శ్రావణం మెగా ఆఫర్
బంగారు నగలు
ఇప్పటికే ఉన్న తక్కువ తరుగులో (V.A.) ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు ఇంకా రూ.5000 తగ్గింపు
Lalithaa®
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్



WWW.nindam.co.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 18, 2024 | సంపుటి - 20 | సంచిక 338 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# వజ్రాభరణాల వేడుక!

## క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు

రూ.~~62000~~ రూ.57000



### మా ధరలతో చెక్ చేయండి!

వజ్రాభరణాలు కొనుగోలు చేసేటప్పుడు మరింత నిశితదృష్టి చాలా అవసరం. నాలుగు క్యారెట్ల బరువున్న వజ్రాభరణానికి క్యారెట్‌కు రూ.5000 ఎక్కువగా ఇచ్చినా మీరు దాదాపు రూ.20,000 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్‌లో రూ.75,000 మరియు రూ.85,000లకు విక్రయిస్తున్న వజ్రాభరణాలను లలితా జ్యువెల్లరిలో రూ.57,000లకే విక్రయిస్తున్నాం. అంతేకాకుండా వజ్రాలను 'క్యారెట్', బంగారాన్ని 'గ్రాముల్లో' లెక్కగట్టి ఇస్తున్నాం. బంగారానికి వజ్రం బరువు ధరను మోపితే మీరు వేలల్లో లేదా లక్షలల్లో నష్టపోవాల్సి వస్తుంది.

ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**
షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**
E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసి**
వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## FREE & FLEXI

### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

బంగారం ధర పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం

**100% తరుగు లేదు**

అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000

## JEWELLERY EXCHANGE PLAN

### అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!











## 99% వెండి వస్తువులకు తరుగు లేదు!

Lalithaa®

www.lalithaajewellery.com

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

Customer Care 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!

సుచిత్రా సర్కిల్: 113, ఏ సర్కిల్, గ్రీన్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555 / 2784 5555, 8925848140 / 8925848141.
సోమాజిగూడ: SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040-6748 6677.
దిల్‌సుఖ్‌నగర్: అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040-29334505.
కూకట్‌పల్లి: 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040-2384 2277 / 2200 / 2299.
చందానగర్: 2-132, ఇన్ఫినిటి మాల్. ఫోన్: 040 - 2934350 / 7799775815.

నిజామాబాద్- ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ • విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట
చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 18, 2024 | సంపుటి - 20 | సంచిక 338 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## గోళ్లపాడు.. పారిశుధ్యం గోడు

గ్రామాభివృద్ధి పట్టించుకోని కార్యదర్శి



- నెలలు గడిచినా అవే మురికి గుంతలు
- దుర్వాసనతో రోగాల పాలవుతున్న ప్రజలు
- అలంకారప్రాయంగా క్రీడా మైదానం

**ఖమ్మం రూరల్, నినాదం:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన తీర్థాల పుణ్యక్షేత్రానికి సమీపంలో ఉన్న గోళ్ళపాడు గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఆ గ్రామంలో ఎటు చూసినా అపరిశుభ్రతే దర్శనమిస్తుంది. దుర్వాసనతో స్థానిక ప్రజానికం అంటు రోగాల బారినపడి ఆసుపత్రిపాలవుతున్నారు. అయినా గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వీడకుండా కాలయాపన చేస్తున్నాడు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గోళ్లపాడు గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తుంది. ఏ వీధి చూసినా ఏమున్నది గొప్పతనం పూడిక తీయని మురికిగుంటలు తప్ప అన్న చందంగా తయారయింది. ▸2లో..




## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు

కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు

**న్యూఢిల్లీ, నినాదం:**

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాక రేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటి పైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ▸2లో..

## బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూల్ ఆటో

విద్యార్థి మృతి.. డ్రైవర్ పరిస్థితి విషమం



**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్‌లోని హబ్సిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ పిల్లల ఆటో ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లడంతో పదో తరగతి విద్యార్థిని మృతిచెందగా, ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నది. శనివారం ఉదయం హబ్సిగూడ మెట్రో స్టేషన్ వద్ద స్కూల్ ఆటోను ఓ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో.. ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కిందికి దూసుకెళ్లింది. ఆటోలో ఉన్న సాత్విక అనే విద్యార్థిని, డ్రైవర్ ఎల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. బస్సు కిందకు దూసుకెళ్లిన స్కూల్ ఆటో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్రేన్ సహాయంతో ఆటోను వెలికితీశారు. క్షతగాత్రులను నాచారంలోని ఓ ప్రవైవేటు దవాఖానకు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో సాత్విక మరణించింది. ఆటో డ్రైవర్ ఎల్లయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై భట్టి సమీక్ష

**హైదరాబాద్, నినాదం:**

సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్గ అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



## విదేశీ పర్యటనలో పెట్టుబడులు రాబట్టాం

రాబోయే 20 ఏళ్ల లక్ష్యంతో వెళుతున్నం

- విహారయాత్రకు వెళ్లామనుకునే వారికి మంత్రి సమాధానం
- 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు
- విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ

**హైదరాబాద్,ఆగస్ట్17(నినాదం):**

రాబోయే 20ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఏంటో తెలిపేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బృందం అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలు చేసినట్లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తాము ఎంటర్‌టైన్‌మెంట్ కోసం విదేశీ పర్యటనకు వెళ్లలేదని మంత్రి చెప్పారు.

### విదేశీ సంస్థలకు నమ్మకం కలిగించేందుకే

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా విదేశీ సంస్థలకు నమ్మకం కలిగించేందుకే పర్యటన చేసినట్లు చెప్పుకొచ్చారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో రూ.31వేల కోట్ల పెట్టుబడులు, 19 ఒక్షజలు చేసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిరచారు. వీటి వల్ల 30వేల ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఏఐ, స్కిల్ యూనివర్సిటీ, మూసీ నది అభివృద్ధిపై పలువురితో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెట్టుబడుల కోసం అమెరికాకు సీఎం వెళ్లడం ఇదే తొలిసారని మంత్రి చెప్పుకొచ్చారు. ఆ ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. పర్యటన వల్ల కాగ్నిజెంట్, ఆర్ అండ్ డీ వంటి సంస్థల విస్తరణ ప్రత్యక్షంగా చూస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కార్నింగ్ వంటి సంస్థలు తెలంగాణను విడిచి పోతున్నాయని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. కార్నింగ్ సంస్థలతో చర్చలు జరిపామని వారు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకున్నట్లు వెల్లడిరచారు. రెండు, మూడు నెలల్లో రాష్ట్రంలో అమెజాన్ లాంటి సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. 'దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఏఐ, ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడితో చర్చించాం. రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## మహిళా కమిషన్ ఎదుట హాజరవుతా

మహిళలపై జరిగిన అక్రమాలను నివేదిస్తా

- క్షమాపణలు చెప్పినా నోటీసులు ఇచ్చారు
- మోడీ పేరు చెబితేనే భయపడుతున్న రేవంత్
- బిజెపిలో కలవడమే రేవంత్ తదుపరి లక్ష్యం
- రుణమాఫీ పూర్తిగా జరిగే వరకు నిలదీస్తూనే ఉంటాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ▸2లో..



## బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ

- కోట్లు వసూలు చేసి ఆఫీస్‌కు తాళం

**హైదరాబాద్, నినాదం:**

మాదాపూర్‌లో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. అయ్యప్ప సొసైటీలో ఫ్రైడే అప్ కన్సల్టెన్సీ కంపెనీ దాదాపు 200 మంది నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ.1.50లక్షల చొప్పున వసూలు చేసి.. శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించింది. శిక్షణ అనంతరం ప్లేస్‌మెంట్ ఇప్పించినట్టు నమ్మించి జీతాలు ఇవ్వకుండా మోసం చేసింది. కార్యాలయానికి ఉన్న పళంగా తాళం వేయడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కంపెనీకి బెంగళూరు, విజయవాడలో కేంద్రాలు ఉన్నట్టు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు.

## దసరా నుంచి స్కిల్ వర్సిటీలో శిక్షణ

అందుబాటులోకి దాదాపు 20 కోర్సులు

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతికుమారి వెల్లడి



వివరాలు 2లో..

## యధావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

డిజిటల్ పేమెంట్స్‌కు మళ్లీ అనుమతి



**హైదరాబాద్, నినాదం:**

తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగదారులకు కష్టాలు తప్పాయి.రెండు నెలలుగా పడుతున్న సమస్యకు పరిష్కారం లభించింది. చేసిన తప్పును తెలుసుకున్న డిస్కంలు దారిలోకి వచ్చాయి. ఎప్పటి మాదిరిగానే డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా చెల్లించవచ్చని సెలవిచ్చాయి. డిజిటల్ పేమెంట్ యాప్స్ వచ్చిన తర్వాత కరెంటు బిల్లులు చెల్లించడం చాలా సులభమైపోయింది. ▸2లో..



## హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్

సిఎంను నివాసంలో కలిసిన హడ్కో ఛైర్మన్

**హైదరాబాద్, నినాదం:**

ఇటీవల ఖమ్మం పర్యటన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢల్లీకి వెళ్లారు. కాగా శనివారం ఢల్లీ పర్యటనను ముగించుకుని ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. వచ్చి రాగానే తన నివాసంలో పలువురు ఉన్నతాధికారులతో సీఎం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీతో పాటు వివిధ కార్పొరేషన్‌లపై సీఎం సమీక్ష చేయనున్నారు. ఇందుకోసం రేవంత్ అధ్యక్షతన ఆదివారం ఐటీసీ కోహినూర్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అలాగే ప్రభుత్వ పాలనపై ఈనెల 19 నుంచి వరుస సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నుంచి వచ్చి రాగానే ఢల్లీ పర్యటన చేయడం.. టీపీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ అంశాలు చర్చించడానికి అని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇదిలా వుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హడ్కో ఛైర్మన్ సంజయ్ కులక్షేత్ర, ఇతర ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.

## సంపాదకీయం

# అత్యాచారాల కట్టడికి కఠిన చట్టాలే మేలు!

ఓ మహిళా డాక్టర్ ప్రాణాలను కొందరు దుండగులు హరించారు. మామూలుగా ఆమె ప్రాణాలు పోలేదు. కొందరు మృగాళ్లు ఆమెపై అత్యాచారం చేసి చంపారు. కోల్‌కతా ఘటన ఇప్పుడు దేశంలో సంచలనం కలిగిస్తున్నా..పాలకుల్లో మాత్రం చలనం కలిగించడం లేదు. వారి బుర్రల్లో ఆలోచనలు రావడం లేదు. మహిళలపై అఘాయిత్యాలు జరక్కుండా చూడాల్సిన బాధ్యత పాలకులదే. అత్యాచార ఘటనలో శీఘ్రంగా విచారణ చేయించి..దోషులకు ఉరిశి పడితే తప్ప అకృత్యాలు ఆగేలా లేవు. అదికూడా గల్ఫ్ దేశాల్లో లాగా బహిరంగ ఉరి విధించడమే దీనికి పరష్కారంగా తోస్తున్నది. మహిళలను పూజించే భారత్‌లో ఇటీవల వరుస ఘటలను ఆందోళన కలిగిస్తున్నాయి. ఉన్నావ్ లాంటి ఘటనలు ఇంకా మరచిపోలేదు. దోషులకు శిక్షలు పడవన్న ధైర్యం మృగాళలో నాటుకుపోయింది. ఈ క్రమంలో వరుసగా ఉరిశిక్షలు పడితే తప్ప మార్పు రాదేమో. ఓ మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్ర రాజధానిలో ఈ ఘోరం జరిగింది. మమతా బెనర్జీ రాజ్యంలో అకృత్యాలకు కొదవలేదు. గతంలో ఆమె మంత్రి ఒకరు అనేక అకృత్యాలకు పాల్పడిన ఘటనలు చూశాం. బెంగాల్లో శాంతిభద్రలు మృగ్యం అయ్యాయి. అక్కడ ఎవరికీ రక్షణ లేదని తరచూ ఘటనలు చూస్తుంటే అర్థం చేసుకోవచ్చు. పక్కనున్న బంగ్లాదేశ్ నుంచి దుండగులు వచ్చి చేరుతున్నా పట్టించుకోకుండా... వారిని తన ఓటు బ్యాంక్‌గా మార్చు కుంటున్న తీరు కూడా ఆందోళనకు గురిచేస్తోంది. రామకృష్ణ పరమహంస,స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభషా చంద్రబోస్ లాంటి మహోన్నతులకు జన్మనిచ్చిన నేల ఇవాళ దారుణ అకృత్యాలకు నిలయంగా మారిడం దారుణం కాక మరోటి కాదు. కోల్‌కతాలోని ఓ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై కొందరు దుర్మార్గులు అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆమెను హత్య చేసిన సంఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అదే సమయంలో ఈ సంఘటన ఆస్పత్రులు, వైద్యకళాశాలల్లో సిబ్బంది ఎంత అభద్రతాభావ పరిస్థితుల మధ్య పనిచేస్తున్నారో కళ్లకు కడుతోంది. రాత్రివేళ విధులు నిర్వహిస్తున్న యువ మహిళా డాక్టర్ పై ఓ సివిక్ అటెండెంట్ పాశవికంగా అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా వివిధ ఆస్పత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది నిరసనలకు దిగడంతో అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాటిపైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం సమస్య తీవ్రతను గుర్తించాలి. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించి, కంటనీరు పెట్టించింది. ఉధృత స్థాయిలో నిరసనలు పెల్లుబకడానికి ఇదే కారణం. నిందితుడిని కఠినంగా శిక్షించడం అంటే ఉరి తీయాలి. బహిరంగ ఉరిని అమలు చేయాలి. అప్పుడే మృగాళ్లలో మార్పు రావచ్చు. అలాగే ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలి. కేసును సిబిఐకి అప్పగించాలని డాక్టర్లు కోరుతున్నారు. ఇలాంటి ఉదంతం యాభై ఏళ్ళ క్రితం ముంబయిలోని కెఇఎం ఆస్పత్రిలో జరిగిన ఓ అత్యాచార సంఘటనను తలపిస్తోంది. అరుణా షాన్‌బాగ్ అనే నర్సుపై అదే ఆస్పత్రిలో పని చేసే వార్డుబాయ్ అత్యాచారం చేసి, చంపబోయాడు. ఆమె కోమాలోకి వెళ్లిపోయి, 42 ఏళ్లపాటు అదే స్థితిలో ఉండి కన్నుమూసింది. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడలేదనడానికి కోల్‌కతా ఉదంతమే తాజా నిదర్శనం.ఆస్పత్రులపైనా, వాటిలో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బందిపైనా దాడులు జరగడం ఇటీవలి కాలంలో పరిపాటిగా మారింది. సాధారణంగా ఆస్పత్రులలో నర్సులపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల వంటివి ఎక్కువగా చోటుచేసుకుంటూ ఉంటాయి. ఇటు వైద్యులకు, అటు రోగులకు మధ్య అనుసంధానకర్తలుగా ఉంటూ, రోగిని అనుక్షణం కనిపెట్టుకుని ఉండే నర్సులపై రోగులు, వారి బంధువులు అకృత్యాలకు, అఘాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు తరచూ వెలుగుచూస్తూ ఉంటాయి. మరికొన్ని సందర్భాల్లో నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళారోగులపై ఆస్పత్రి సిబ్బంది అత్యాచారాలకు పాల్పడటం లాంటి ఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. గత నెలలో గురుగ్రామ్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన విదేశీ మహిళపై అదే ఆస్పత్రిలో పనిచేసే అటెండెంట్ అత్యాచారానికి పాల్పడ్డాడు.ఇక బీహార్ లోని చంపారన్ జిల్లాలో ఓ నర్సుపై డాక్టర్, ఇతర సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఘోరాలకు ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. ప్రస్తు చట్టాల వల్ల అంతగా ప్రయోజనం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వమే పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలంటూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. చట్టాల రూపకల్పన జరిగినప్పటికీ, పని ప్రదేశాలలో భద్రతా ఏర్పాట్లు కల్పించవలసిన బాధ్యత నుంచి ఆస్పత్రులు, వైద్య కళాశాలల యాజమాన్యాలు తప్పించుకోలేవు. మహిళా సిబ్బంది పనిచేసే చోట, మహిళా వార్డులపైనా నిరంతర నిఘా ఉంచడం అవసరం. ప్రైవేటు ఆస్పత్రులతో పోలిస్తే, భద్రతా ఏర్పాట్లు అంతంతమాత్రంగా ఉండే ప్రభుత్వాసుపత్రుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. కోల్‌కతా ఉదంతం నేపథ్యంలో ఇలాంటి సంఘటన ఇకపై మరొకటి చోటు చేసుకోకుండా కేంద్రప్రభుత్వం కఠినమైన చట్టాలకి రూపకల్పన చేసి శిక్షలు త్వరగా జరిగేలా చర్యలకు దిగాల్సిన అవసరం ఉంది. వైద్యులు సురక్షితంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని గుర్తించాలి. మరో వైపు కోల్‌కతా ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. అటు తెలుగు రాష్టాల్లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్లు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన నేర చట్టాల్లో ఇందుకు అవకాశం ఉందా లేదా అన్నది విశ్లేషించాలి. కొత్త నేర చట్టాల్లో చెప్పుకోదగ్గ మార్పులు లేకపోలేదు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించి ఎన్నో చర్యల్ని చేపట్టారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు ప్రాధాన్యత నిచ్చారు. అయితే. మహిళలపై జరిగిన నేరాలను పరిష్కరించడానికి జాతీయ స్థాయిలో ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీవాసుదేవ్ అన్నారు. కోల్‌కతా అత్యాచారం`హత్య సంఘటన తర్వాత సద్గురు తన స్వరాన్ని పెంచారు. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని సద్గురు కోరారు. కోల్‌కతాలో ఒక వైద్యురాలిపై జరిగిన ఘోరమైన అత్యాచార ఘటన నేపథ్యంలో మహిళలపై నేరాలను పరిష్కరించడానికి అంకితమైన జాతీయ ఏజెన్సీని స్థాపించాలని సద్గురు పిలుపునిచ్చారు.ఇలాంటి సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని కఠినమైన శిక్షలకు ఇప్పుడే కేంద్రం ఉపక్రమించాలి.

# కాకరేపుతున్న రాజకీయం





### బిఆర్ఎస్ పై కాంగ్రెస్, బిజెపిల దూకుడు

### పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా విమర్శలు

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ రాజకీయం ఆసక్తిరేపుతోంది. పరస్పర విమర్శలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారడం వంటివన్నీ ఇప్పుడు బిఆర్ఎస్ ఉనికిని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మరోవైపు పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవడానికి, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం తర్వాత.. సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడం, కొందరు ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి చేరడంతో తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందంటూ ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడానికి సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ రెండు పార్టీలు కూడా బిఆర్ఎస్ లక్ష్యంగా రాజకీయాలు నడుపుతున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ తెలంగాణలో కొంత బలహీనపడుతోంది. వాస్తవానికి బీఆర్ఎస్ బలహీనపడితే ఆ స్థానంలో తాము బలపడొచ్చని బీజేపీ లెక్కలు కడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారం ద్వారా బీజేపీ అంటే ఇష్టంలేని బీఆర్ఎస్ నేతలను తమ గూటికి తెచ్చుకోవడం కోసమే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారా లేదా నిజంగానే విలీనానికి సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పెద్దల మధ్య చర్చలు జరిగాయా అనే విషయంలో మాత్రం క్లారిటీ రావడంలేదు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. త్వరలోనే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని, కేసీఆర్‌కు ఏఐసీసీ పదవి, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, హరీష్‌కు మంత్రి పదవి, కవితకు ఎంపీ పదవి ఇస్తారన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ఖర్మ తమకు లేదన్నారు. కేవలం రేవంత్ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చేందుకు మాత్రమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే చర్చ జరుగుతోంది. ఓవైపు కాంగ్రెస్, మరోవైపు బీజేపీ.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో గులాబీ బాస్ కెసిఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే 9మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 26మందిని చేర్చుకుంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం కాంగ్రెస్‌లో విలీనమైనట్లవుతుంది. దీంతో మరో 17మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం సిద్ధం చేశారు. ఇదే సమయంలో బీజేపీలో చేరేందుకు కొందరు ఎమ్మెల్యేలు ఆసక్తి చూపిస్తున్నా.. రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేయాలని షరతులు పెట్టడంతో ఆచితూచి వ్యవహరిస్తున్నారని సమాచారం. ఎమ్మెల్యే చేరికల అంశం ఓవైపు కొనసాగుతుండగానే బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. రేవంత్ రెడ్డి పక్కా సమాచారంతోనే ఈ వ్యాఖ్యలు చేశారా.. లేదంటే వ్యూహంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారా అనేది తెలియాల్సి ఉంది. ఓవైపు బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించిన కొద్దిసేపటికే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరో బాంబు పేల్చారు. బండి సంజయ్ రేవంత్‌రెడ్డికి కౌంటర్ ఇచ్చేందుకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. రేవంత్, సంజయ్ పోటాపోటీగా స్టేట్‌మెంట్లపై బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. తాము ఏ పార్టీలో విలీనం కాబోమని.. ఒంటరిగానే బీఆర్ఎస్ ముందుకెళ్తోందని కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందంటూనే.. కేసీఆర్‌కు గవర్నర్ అవుతారని, హరీష్‌రావును అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నుకుని.. కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి ఇస్తారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కవితకు బెయిల్ రావడంతో పాటు ఆమెను రాజ్యసభకు పంపిస్తారని రేవంత్ రెడ్డి చెప్పారు. నిజంగా బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందా అనే విషయంలోనే అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

# ఫ్యూచర్ సిటీకి అనుగుణంగా సౌకర్యాలు



### ముచ్చెర్లకు మెట్రోను విస్తరించే ఆలోచన

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేయనున్న ముచ్చర్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై సాధ్యాసాధ్యాలు ఎలా ఉంటాయో అన్న అధ్యయనం అప్పుడే ప్రారంభించింది. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి రేవంత్ సర్కారు పరిచయం చేసింది. ఫ్యూచర్ సిటీగా చెబుతున్న ముచ్చర్ల ప్రాంతానికి అన్ని సౌకర్యాలు కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా మెట్రోను కూడా అక్కడి వరకు విస్తరించాలని ఆలోచిస్తోంది. ఇది ఎంత వరకు సాధ్యం, ఏ మార్గంలో ఇది సాధ్యమనే విషయాలపై అధ్యయనం చేయాలని నిర్ణయానికి అధికారులు వచ్చారు. మెట్రో రెండో దశ విస్తరణ పక్రియ వేగంగా సాగుంది. ఈ విస్తరణ ముచ్చర్ల వరకు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు విస్తరణ ప్రణాళికలు రెడీ చేస్తున్నారు. శంషాబాద్ వరకు మెట్రో విస్తరించాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పుడు అది ముచ్చర్ల వరకు పొడిగించాలని ప్లాన్ చేస్తున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరిస్తే జరిగే పరిణామాలు, ఫీజిబులిటీ, అలైన్మెంట్, రూట్, భూసేకరణ ఇలా ప్రతి అంశంపై అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అన్నింటినీ పరిశీలించిన తర్వాత రెండో దశ విస్తరణలో భాగంగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ముచ్చర్ల వరకు మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్టైతే ఇప్పటి వరకు అనుకున్న విస్తరణ మరింతగా పెరిగిచే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు 78.5 కిలోమీటర్ల మేర విస్తరించాలని అనుకున్నారు. కానీ ఇందులో ముచ్చర్ల చేరితే మాత్రం అంచనా వ్యయం, కిలోమీటర్లు పెరగొచ్చు. పది కోట్ల వరకు ఖర్చు అంచనా పెరగొచ్చని అంటున్నారు. ఎందుకంటే శంషాబాద్ నుంచి ముచ్చర్లకు మెట్లో నడపాలంటే మరో 35 కిలోమీటర్లు అదనంగా ట్రాక్ వేయాల్సి ఉంటుంది. శంషాబాద్ నుంచే కాకుండా నగరంలోని ఇతర మెట్రో మార్గాల నుంచి కూడా ముచ్చర్లకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. ముచ్చర్లలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం ప్రభుత్వం భారీగా ప్లాన్ చేస్తోంది. ఇక్కడ దాదాపు 20 వేల ఎకరాలను సేకరించింది. దాన్ని వివిధ జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తోంది. ఐటీ హబ్‌లు, స్పోర్ట్స్ మైదానాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పర్యాటకం, వినోదం అన్నింటికీ ఇక్కడ స్థానం ఉండేలా ప్లాన్‌లాన్ చేస్తోంది ప్రభుత్వం. ఈ మధ్య అమెరికా వెళ్లిన రేవంత్ రెడ్డి టీం ఈ ముచ్చర్లలో కట్టబోయే సిటీనే ఎక్కువగా ప్రమోట్ చేశారు. ఏఐ టెక్నాలజీతో నిర్మించబోతున్న నగరంగా చెప్పుకొచ్చారు. అందుకే అన్ని మౌలిక సదుపాయాలు అక్కడ ఉండేలా ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు సమస్య లేకుండా ఉండేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# కాంగ్రెస్‌వన్నీ డైవర్ట్ పాలిటిక్స్

**కెటిఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం**

**అత్యాచారాలపై మహిళామంత్రుల స్పందన ఏదీ**

**ఘాటుగా స్పందించిన బిఆర్ఎస్ మహిళా నేతలు**

హైదరాబాద్:

అటెన్షన్ డైవర్ట్ పాలిటిక్స్ నడుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ మహిళా నేతలు తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ రావులు టార్గెట్‌గా కాంగ్రెస్ చేస్తున్న కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవిలు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. తొలుత సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలపై కావాలనే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పొరపాటున మాట్లాడానని హుందాగా మహిళలకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. కేటీఆర్ సంస్కారం గురించి కేసీఆర్‌పై మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని.. కేసీఆర్ నేర్పించిన సంస్కారం ఏంటో కేటీఆర్ చెప్పిన క్షమాపణతో అర్థం అవుతోందని సబిత కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలపై మహిళా మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారామె. షాద్‌నగర్ ఘటనపై మహిళా కమిషన్ ఎందుకు స్పందించడం లేదని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో తమపై ముఖ్యమంత్రి చేసిన కామెంట్స్‌పై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. పొరపాటున మాట్లాడానని ముఖ్యమంత్రి కనీసం మాటనైనా చెప్పకుండా రాక్షసానందం పొందారని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సంస్కారవంతులు ఎవరో.. సంస్కారం హీనులు ఎవరో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. సీతక్క మీద సోషల్ మీడియా ట్రోల్స్‌పై స్పందించిన సీఎం.. తమపై చేసిన కామెంట్స్‌పై ఎందుకు స్పందించలేదని సబిత ప్రశ్నించారు. కేటీఆర్‌పై మాటల దాడి.. హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామన్నారు సునీతా లక్ష్మారెడ్డి. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇద్దరూ నిలదీసినందుకే వారిపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. మహిళల విషయంలో కేటీఆర్ మాట దొర్లడంతో సారీ కూడా చెప్పారన్నారు. రాజకీయ లబ్ది కోసం మహిళా మంత్రులు, కాంగ్రెస్ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డితో సీతక్కకు సారీ చెప్పించామని గుర్తు చేశారు. కానీ, అదే అసెంబ్లలో తమను అవమానించిన సీఎం కనీసం క్షమాపణ చెప్పలేదని విమర్శించారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు.

# శ్రావణంలో దానధర్మాలు

శ్రావణమాసంలో దానధర్మాలకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. ముఖ్యంగా పేద మహిళలకు వస్త్ర దానం చేస్తే శ్రావణ మాసంలో లక్ష్మీదేవి ఆశీస్సులు కలుగుతాయని నమ్మిక. అలాగే కన్నె పిల్లలను ఇంటికి ఆహ్వానించి వారికి భోజనం పెట్టడం ద్వారా శుభం జరుగుతుంది.శ్రావణ మాసం అంటే శుభ మాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటారు, నభో అంటే ఆకాశం అని అర్థం. ఈ నెలలో వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు ఎంతో పవిత్రమైనవి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి ,నాగ పంచమి పుత్రాదా ఏకాదశి ,దామోదర ద్వాదశి ,వరాహ జయన్తి ఇలా అనేక పండుగలు వస్తాయి. శ్రావణ మాసం చంద్రుడి మాసం కూడా, చంద్రుడు మనఃకారకుడు. అంటే సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము. ఈ మాసమందు రవి సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపును. చంద్రుని చార నుంచి జరగబోవు దుష్ఫలితాలను నివారించుటకు, మంచి కలిగించుటకు, ధర్మాచరణములను పండుగగా ఆచరించడం నియమమైనది. మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి పరమార్థము వైపు మనస్సును త్రిప్పుకొని మానసిక శాంతి పొందడానికి, ప్రకృతి వలన కలిగే అస్తవ్యస్త అనారోగ్యముల నుండి తప్పించుకొనుటకు, మంచి ఆరోగ్యాన్ని పొందడం కోసం శ్రావణ మాసంలో వచ్చే పండుగలలో నిర్దేశిరచిన ఆచారాలను పాటించడం ముఖ్యోద్దేశమైనది.



### కలకత్తాలో వైద్య విద్యార్థిపై అత్యాచారాన్ని నిరసిస్తూ

# రోడ్డెక్కిన జూనియర్ డాక్టర్లు



మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నారు జూనియర్ డాక్టర్లు వైద్య సిబ్బంది దృశ్యం

**మణుగూరు ఆగస్టు 17( నినాదం న్యూస్) :**

ఇటీవల కలకత్తాలో మెడికల్ పీజీ విద్యార్థిపై సామూహిక అత్యాచారం హత్య చేసిన సంఘటనను నిరసిస్తూ పినపాక నియోజకవర్గంలో మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు పినపాక కరకగూడెం మండలాల్లో ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్లందరూ శనివారం విధులను బహిష్కరిస్తూ రోడ్డు ఎక్కి నిరసన తెలియజేశారు. మహిళల పట్ల కామంతో కళ్ళు మూసుకుపోయిన మానవ మృగాలు అన్యం పుణ్యం తెలియని ఒక మహిళా విద్యార్థి పై సామూహిక అత్యాచారం హత్య చేయటం స్త్రీ జాతికే హేయమైన చర్యని వారు నినాదాలు చేశారు. చట్టాల్లో మార్పులు వచ్చిన నేరాల్లో మార్పులు రావడంలేదని ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారం చేసిన నిందితులను పట్టుకొని సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించి ఉరిశిక్ష వేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై లైంగిక దాడులు పాల్పడే వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మానవ మృగాలకు కూడా స్త్రీ నుండి జన్మించిన వారే కదా ?అటువంటి స్త్రీని జంతువుల కంటే మూర్ఖంగా వ్యవహరిస్తూ వైద్య విద్యార్థిని లైంగిక వేధింపులకు గురిచేసి ఆ తర్వాత హత్య చేయడం భారత శిక్షా స్మృతి క్షమించరాని నేరమని ఇటువంటి మానవ మృగాలను ప్రజల ముందే బహిరంగంగా ఉరితీయాలని వారి డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా ఎన్ని శిక్షలు పడుతున్నా స్త్రీకి స్వేచ్ఛ లేకుండా పోతుందని దీన్ని వెంటనే పాలకులు గ్రహించి చట్టాలను కఠినతరం చేయాలని ఆ మృగాలను బహిరంగ ప్రదేశాలలో ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం నిర్భయ చట్టాలు వచ్చిన ఈ మానవ మృగాలకు బుద్ధి లేకుండా పోతుందని చిన్నపిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు కూడా అత్యాచారాలకు పాల్పడటం శ్రీ జాతికే అవమానకరంగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి మానవ మృగాలను వెంటనే బహిరంగ ప్రదేశాలలో ఉరితీయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



శివలింగాపురం ప్రభుత్వ వైద్యశాలలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ డాక్టర్లు వైద్య సిబ్బంది

## నిందితులను శిక్షించాలి

**- తెలంగాణ ఎరుకల ప్రజా సమితి డిమాండ్**

**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్)**



వెస్ట్ బెంగాల్ మెడికల్ కాలేజ్‌లో డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజ్‌లో డాక్టర్‌పై అత్యాచారం ఘటనను తెలంగాణ ఎరుకుల ప్రజా సమితి నాయకులు కేంసారపు తిరుపతి ఖండించారు. అదేవిధంగా ఉన్నతమైన న్యాయస్థానం కాలయాపన చేయకుండా వెంటనే ఆ నిందితునికి ప్రజా కోర్టులో ఉరి తీయండలని తిరుపతి డిమాండ్ చేశారు.



### బంగ్లాదేశ్ హిందువులపై దాడికి

## నిరసనగా భారీ ర్యాలీ

**అల్వాల్, ఆగస్టు17 (నినాదం న్యూస్)**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఓల్డ్ ఆల్వాల్ చౌరస్తా వరకు సాగింది అక్కడ ఉన్న మైనారిటీలు హిందువులు రక్షణను భారత్ కోరుకుంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్ అజయ్ రెడ్డి, రవి కిరణ్, అంతోని, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, సంతోష్ గౌడ్, శేఖర్, తూప్రాన్, లక్ష్మణ్ వినయ్ భాస్కర్ ,భోగ విష్ణుమూర్తి, కరుణ, శ్రీ పెద్ద ఎత్తున హిందువులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాసుని కళ్యాణోత్సవం

**- పాల్గొన్న ఎంపి ఈటెల, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**





**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

గత మూడు రోజుల నుండి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా నెటి శనివారం శ్రీ భూ సమేత శ్రీనివాస కళ్యాణంను ఆలయ ప్రాంగణ ఆవరణలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యుల ఆధ్వర్యంలో పాచరాత్ర ఆగమం ప్రకారం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయానికి పలువురు నాయకులు వచ్చి స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. బిజెపి కార్పొరేటర్‌లు శ్రావణ్ కుమార్, రాజ్యలక్ష్మి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితర నాయకులు కళ్యాణాన్ని వీక్షించారు. శ్రీవారి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశామని అన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ సాయంత్రం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం రథోత్సవం బ్రహ్మాండంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## వంగర హాస్పిటల్‌లో నిరసన



**భీమదేవరపల్లి ఆగస్టు 17 (నినాదం న్యూస్)**


పశ్చిమ బెంగాల్ ఘటనకు మద్దతుగా దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నక్రమంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు,వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. కొలకత్తాలో వైద్యురాలు అత్యాచారం,హత్య ఘటనలలో మృతి చెందిన డాక్టర్కు,బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, నర్సింగ్ ఆఫీసర్స్, ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు విడతల్లోనూ రుణమాఫీ కాలేదు

**- వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు వినతి**


**కారేపల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలో రుణమాఫీ కానీ రైతులు శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. మండలంలో సుమారు ఐదు వేల మందికి రుణమాఫీ కావలసి ఉన్న మూడు విడతల్లోనూ కాలేదని తెలుపుతూ దీనిపై స్పష్టత ఇవ్వాలని రైతులు అధికారులను కోరారు. రుణమాఫీ కాని రైతులు జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ నందు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**ఆళ్లపల్లి ఆగస్టు 17 నినాదం న్యూస్**

ఆళ్లపల్లి మండల కేంద్రంలోని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి హాస్పటల్లో ఉన్న వసతులు, సిబ్బంది పనితీరును సమీక్షించి సీజనల్ వ్యాధులు ప్రభలవుతున్న తరుణంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తదనంతరం రైతు వేదికలో తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన 17 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆళ్లపల్లి,అనంతోగు, రాయపాడు గ్రామ పంచాయతీలో మండల గ్రామస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అధికారులు సరైన నివేదికలతో రాని వారిపై ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మండల స్థాయి అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజల మధ్యన ఉంటూ సమస్యలు పరిష్కరించే దిశ కృషి చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి వచ్చిన మండల స్థాయి అధికారులను ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. ఆళ్లపల్లిలో పలు గ్రామాల అంతర్గత సిసి రహదారులను శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను, ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, డిటి అనుష, రెవెన్యూ సిబ్బంది రామయ్య, బుల్లిబాబు, ఎంఈఓ కృష్ణయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఏఈ కిషోర్, నీటిపారుదల శాఖ ఏఈ దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు, ఏవో అఖిల్, ప్రభుత్వ వైద్యులు సంఘమిత్ర, సూపర్వైజర్ విజయ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, అతహర్, సుధాకర్, మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పర్వీన్, సునీత, కుర్రకమల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## రుణమాఫీ కానీ రైతులకు ఆందోళన అవసరం లేదు

**ఈనెల 30వ తేదీ వరకు మిగతా వారికి మాఫీ అవుతుంది**

**జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్**

**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**



జమ్మికుంట పిఎసిఎస్‌లో 102 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగతా వారికి ఈనెల 30 వ తేదీ వరకు రుణమాఫీ జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, 2 లక్షల రూపాయల లోపు బాకీ ఉన్న రైతులకు రుణమాఫీ జరిగిందని రెండు లక్షలకు పైన బాకీ ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన తెలిపారు. రెండు లక్షల కు పైన రుణం తీసుకున్న రైతులు రెండు లక్షల వరకు మాత్రమే రుణం ఉంచి మిగతాది చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందని ఆయన తెలిపారు. రైతులు వెంటనే రెండు లక్షలకు పైన ఉన్న భాగ్య మొత్తాన్ని చెల్లించి రుణమాఫీ పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇదే కాకుండా ఆధార్ కార్డుల్లో చిన్న చిన్న పొరపాట్లు ఉన్న బ్యాంకు అకౌంట్ సమస్య ఉన్న రైతు రుణమాఫీ జరగని వారు ఉన్నారని అలాంటివారు ఆబాది జమ్మికుంట లోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ పట్ల ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని అందరికీ రుణమాఫీ అందుతుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

**- దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోండి**

**- మానవత్వం చాటుకున్న రవీందర్, అశోక్**

**కారేపల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన వాంకుడోత్ గణేష్ చిన్నతనంలోనే తల్లి మరణించడం, తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో పక్కింట్లో తింటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలంపల్లి యూత్ అధ్యక్షుడు వినోద్ అదే గ్రామానికి చెందిన విలేకరి అశోక్ తో తెలపడంతో శనివారం ఉష కిరణం యజమాని ఎనకే రవీందర్ నిత్యవసర సరుకులు అందజేశారు. అదేవిధంగా ఆ కుటుంబానికి విలేకరి బోడ అశోక్ 25 కేజీల బియ్యం కూరగాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితి క్షీణించి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి గ్రామస్తులు తమకు తోచిన సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరుపేద కుటుంబాన్ని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఎమ్మెల్యేను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గణేష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## బలహీనులకు అండ కమ్యూనిస్టులే..

**- సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీ మండలాలకు మళ్లించాలి**

**- ట్రైనీ డాక్టర్ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- పలు కుటుంబాలు సిపిఐలో చేరిక**

**ఆళ్లపల్లి ఆగస్టు 17 నినాదం న్యూస్**

సమాజంలో ఉన్న అన్ని వనరులు ప్రజలందరికీ సమానంగా అందాలనేది కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండలంలో మండల కార్యదర్శి గోగ్గల కృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆళ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కసనబోయిన నరేష్, 15 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరారు. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన బాధాకరమని వారిని కఠినంగా శిక్షించాలని సమావేశం నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే డాక్టర్లు చేస్తున్న పోరాటానికి మా పార్టీ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. వంద సంవత్సరాల నుండి ఈ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ సమాజ మార్పు కోసం ఒక మెరుగైనటువంటి జీవితం అవసరాలు అందరికీ తీరాలని ఒక ఎజెండాతో పుట్టిన పార్టీ. మనిషి అంతిమంగా కేంద్రంగా అభివృద్ధి చెందాలని, ఈ ప్రకృతిలో దొరికే సహజ వనరులు అంటే అందరికీ భూమి, విద్య, వైద్యం ,గూడు, ప్రతిదీ ప్రతి మనిషికి సమానంగా అందాలనేదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని దీనికోసం కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరానికి పోరాడుతుందని తెలిపారు. పోరాటాలకు ఫలితం రాలేదా అంటే వచ్చింది నాటి రాజుల కాలం ప్రశ్నించేవాడిని నాలుక కోసేవారు, ఆ ప్రశ్నించే తత్వం నేర్పింది కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. నేడు ఎవరైనా స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కు వచ్చిందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర కావాలని పోరాడింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఆ పోరాటంలోనినూ నూగు మీసాల యువకుడు భగత్సింగ్ అమరుడు అయ్యాడని, తెలంగాణ సాయుధ పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు చాలామంది మేమే దేశభక్తులు అని చెప్పుకునే నాయకులను అడుగుతున్నా స్వాతంత్ర పోరాటంలో కానీ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కానీ ఒక రక్తక బొట్టు కార్చారా వీరు అని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కొత్తగూడెం జిల్లా నుండి పోతున్న ఏజెన్సీ మండలాలకు నీళ్లు రావడంలేదని. ఏజెన్సీ మండలాలకు నీళ్లు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మానియేల్, గుండాల మండల కార్యదర్శి రమేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు షాహిద్, మండల సహాయ కార్యదర్శులు వజ్జా పగడయ్య కొమరం హనుమంతరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి సహదేవ్, మండల నాయకులు శివ, వెంకటేష్, రామకృష్ణ లాజర్ నాగరాజు పాల్గొన్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన

## -రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**మంచిర్యాల టౌన్ ఆగస్టు17 (నినాదం న్యూస్):** ఓటర్ జాబితాలో రూపొందించడంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఓటరు జాబితా పై ఇంటింటా సర్వే నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో 2 దశలలో ఈ నెల 20 నుండి 28వ తేదీ వరకు ప్రీ రివిజన్ యాక్టివిటీస్, 29 నుండి రివిజన్ యాక్టివిటీస్ నిర్వహించాలని, మొదటి 30 రోజులలో ఇంటింటి సర్వే నిర్వహించి 18 సంవత్సరాలు వయసు నిండిన వారిని జాబితాలో నమోదు చేయడంతో పాటు ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, బి.ఎల్.ఓ. యాప్ ద్వారా సర్వే చేసి వివరాల నమోదుపై తర్ఫీదు ఇవ్వాలని, ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి, శాసనసభ నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల వివరాలను పరిశీలించి వారి ద్వారా శిక్షణ అందించాలని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాను బూత్ స్థాయి అధికారులకు అందించి వారి పోలింగ్ కేంద్రం పరిధి మ్యాప్ ఇచ్చి ఇంటింటి సర్వే నిర్వహించేలా పర్యవేక్షించాలని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీలోగా ఇంటింటి సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండేలా చూడాలని తెలిపారు. చిరునామా మారిన ఓటర్ల వివరాలు పరిశీలించాలని, ప్రతి వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, సమావేశ సంబంధిత వివరాలను సి ఈ ఓ వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ. పి. నిష్పత్తి ఆధారంగా వివరాల నమోదు చేయాలని, వివరాల నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యచరణ ప్రకారంగా సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు ఓటరు జాబితాలో వివరాల నమోదు, యాప్ వినియోగం, ఇంటింటి సర్వే అంశాలపై శిక్షణ అందించాలని, ఓటరు జాబితాలో వివరాల నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు వచ్చిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఓటరు జాబితా పై ఇంటింటా సర్వే నిర్వహించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బి ఎల్ ఓ యాప్ నందు వివరాల నమోదుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు జాబితాలో వివరాల నమోదుకు అవసరమైన సామాగ్రి, అధికారులు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణ, భూసేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి



**చింతపల్లి ,ఆగస్టు 17 (నినాదం న్యూస్) :** కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హతమార్చిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కళాశాలల విద్యార్థులతో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు .అనంతరం రోడ్డుపై ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యలమల గోపీచంద్ మాట్లాడుతూ కలకత్తాలోని మెడికల్ విద్యార్థి పై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితుడు సంజయ్ ని కఠినంగా శిక్షించాలని, అత్యాచారానికి ఒడిగట్టిన ప్రతి ఒక్కరికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ ఇంచార్జ్ అమితేష్ , నగర హాస్టల్ ఇన్చార్జ్ తులసి రామ్,శివశంకర్, హరీష్, లతీఫ్, విక్రమ్,శంకర్, వినయ్, అరవింద్ ,అనీల్ , విక్రమ్,తులసి,ప్రవీణ్, ఉమర్ ఫరూక్, ఆసిఫ్, అష్రఫ్, పాల్గొన్నారు.

## 23, 24 తేదీలలో కుర్మపల్లిలో క్రీడాకారుల ఎంపిక

**చింతపల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్) :** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో ఈనెల 23, 24 తేదీలలో టోర్నమెంట్లో పాల్గొనే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి గురువారం తెలిపారు.మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు కుర్మపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో టోర్నమెంట్ లో పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు,ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలతో పాటు ప్రవేటు పాఠశాల విద్యార్థులు కూడా ఈ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఎంపిక కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.కుర్మపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ తో పాటు, విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని 23 ,24 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ జి ఎఫ్ ఐ. నియమ నిబంధనల ప్రకారం అండర్ 14 విభాగం లో పాల్గొనే విద్యార్థులు తేది 01.01.2011 తర్వాత పుట్టిన వారై ఉండాలని,అండర్ 17 విభాగం లో తేది 01.01.2008 తర్వాత పుట్టినవారు మాత్రమే టోర్నమెంట్లో పాల్గొనడానికి అర్హులని అన్నారు. ఈ టోర్నమెంట్ లో కబడ్డీ, వాలీబాల్ , కోకో విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కబడ్డీ విభాగం లో బరువు అండర్ 14 బాలికలు 48 కిలోలు, బాలురు 51 కిలోలు, బరువు ఉండాలని, అండర్ 17 విభాగం లో బాల బాలికలకు 55 కిలోల బరువు ఉన్నవారు అర్హులని ఆయన చెప్పారు.ఈ అర్హతలు కలిగిన విద్యార్థిని విద్యార్థులను ఈ నెల 23 న ఉదయం 9.00 గంటలకు కుర్మేడు పాఠశాల లో రిపోర్ట్ చేయాలని ఆయన చెప్పారు. క్రీడలకు విద్యార్థులను తీసుకువెళ్లే ఉపాధ్యాయులు ఒకరోజు ముందుగానే విద్యార్థుల సంఖ్యను ఎస్ జి ఎఫ్ ఐ. డివిజన్ కార్యదర్శి సౌజన్య కు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు(9948118825) ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు.

## కరాటే పోటీలలో కివి పబ్లిక్ పాఠశాలకు బంగారు, వెండి పథకాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్):** ఈనెల మంచిర్యాల జిల్లా మందమర్రి లోని లక్ష్మి భవాని గార్డెన్స్ లో బి ఎంఆర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ, ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ - 2024 పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈపోటిలకు గాను తెలంగాణ రాష్ట్రము నుండి 15 జిల్లా ల నుండి 650 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరైనారని, ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ స్కూల్ కరీంబాద్, విద్యార్థిని, విద్యార్థులు కుమిటీ, కటాన్ విభాగంలో బంగారు,వెండి పథకాలు సాధించినారని, ఇందులో వరుణ్, ఎం యోజిత్, జె లలిత్, సాత్విక్, జి విష్ణువర్ధన్, ఇ అర్షిత, బి పావని, ఎండీ సోనమ్ కటాన్, కుమిటీ విభాగం లో బంగారు, వెండి పథకాలు సాధించినారని, వీరినంతా కివి పబ్లిక్ హై స్కూల్ కరీంబాద్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, కరాటే, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ రనదీప్ లు అభినందనలు తెలిపారు.

## వరంగల్ కరీమాబాద్ కౌటిల్య పాఠశాలలో ఆనందంగా రాఖీ వేడుకలు




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్ కరీంబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ పాఠశాల లో రక్షాబంధన్ వేడుకలు అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగిందని, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో విద్యార్థినీ, విద్యార్థులకు రాఖీ లు కట్టి తమ సోదర ప్రేమను చాటు కున్నారు, ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండంట్ కోడెం శ్రీధర్ ముఖ్య అతిథి గా హాజరైనారు, ప్రధానోపాధ్యాయులు కోడెం సభిత అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పండగను నిర్వహిస్తున్నామని, ఇందువలన విద్యార్థుల్లో సోదర ప్రేమలు పెరుగుతాయని అన్నారు, మనమంతా ఒకరికి ఒకరు రక్షగా ఉండాలని, దేశానికి రక్షణగా ఉండాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కోదాడ,ఆగస్టు 17(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు శనివారం ఎమ్మార్వో హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఖానాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 778 లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతితో వనంకు కేటాయించిందన్నారు. ఈ ప్రకృతి వనంలో సుమారు 2000 మొక్కలు నాటారని వారు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు కన్నేసి కబ్జా చేసి పొలం దున్ని నాటు వేసారని, వినతి పత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు. తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.. స్పందించిన ఎమ్మార్వో హిమబిందు సర్వేనెంబర్ 778 వద్దకు సంబంధిత అధికారులతో కలిసి విచారణకు వెళ్లి పరిశీలించారు.తక్షణమే 6 ఎకరాలకు ఫెన్సింగ్ వేయాలని ఆదేశాలు జారీ చేశారు.కొంతమేర నాటు వేసిన పొలాన్ని పరిశీలించి, ఈ భూమి ప్రభుత్వ పరిధిలో ఉందని తక్షణమే వేసిన నారును తీసివేయాలని సంబంధిత రైతులకు సూచించారు. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పక్క రైతులకు నష్టం కలగకుండా చూస్తాం...**



ఈ క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతి వనం వల్ల పక్కన ఉన్న పట్టా భూముల ఉన్నవారు కొంతమంది భూమిని కోల్పోతున్నామని గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని, ఆ సమయంలో ఆ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేయించి పట్టాదారుల భూమి ఏమీ పోవడం లేదని తేల్చి చెప్పిందన్నారు. అయినప్పటికీ అప్పటి గ్రామానికి చెందిన పెద్దలు తప్పనిసరిగా కొంత భూమిని వేరేచోట ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు ఆ హామీ ప్రకారం, ప్రస్తుత ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని కోచింగ్ సెంటర్లు

**చింతపల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్)** నియోజకవర్గ కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రాలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ విద్యార్థుల వద్ద అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ కేంద్రాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారని తెలిపారు పట్టణంలో సైనిక్,నవోదయ,గురుకుల తదితర కోచింగ్ ల



పేరుతో, హాస్టల్లో సౌకర్యం ఉందని చెబుతూ విపరీతంగా పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. హాస్టల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సౌకర్యాలు గాని ,అనుమతులు గాని లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లను తనిఖీ చేయడంలో విద్యాధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అనుమతులు లేని కోచింగ్ సెంటర్లపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రామప్ప జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుకలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్):** రామప్ప జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ లో శనివారం ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు తాండవ్ పేరుతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఐలి కర్ణకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ ఏసీపి దేవేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ లను ఆహ్వానించినారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ఎసిపి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జరిగిన అనుభవాలను మరొక్కసారి విద్యార్థులకు గుర్తు చేస్తూ ఇంటర్మీడియట్ దశలోనే ఒక మంచి గోల్ పెట్టుకుని కష్టపడితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు,చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చరవాని కి ఎక్కువగా బానిస అవకుండా,చదువు మీద దృష్టి పెట్టాలని,అటు తల్లిదండ్రుల కు,ఇటు కళాశాల కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు పలు సూచనలు చేసారు.యువత చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని, మరొకసారి గుర్తు చేశారు. విద్యార్థులు ఈ దశలో సక్సెస్ కావడానికి ఒక మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు వివిధ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు రామప్ప అకాడమీ చైర్మన్ అయిలి చంద్రమోహన్, కళాశాల




గౌరవ సలహాదారు ఐలి తేజస్విని,అకాడమిక్ కో-ఆర్డినేటర్ మల్యాల వినోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్, జోనల్ మేనేజర్ పూర్ణచందర్ , టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్, అడ్మిన్ ఆఫీసర్ సతీష్, అధ్యాపక బృందం నుండి రవి కుమార్, చలపతి, విజయ్, మధు, అశోక్, చిరంజీవి, రాజు, తోటి అధ్యాపకులు, నాన్ టీచింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆదర్శ నాయకుడు కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్):** నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు కామ్రేడ్ ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం



శ్రీనివాస రెడ్డి స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటితరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను, ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, స్థానికులు విక్రమ్, కార్తీక్ రెడ్డి, విజయ్ రెడ్డి, అరవింద్ రెడ్డి, గిరి, వెంకట్ రెడ్డి, గుండా సురేష్, ఉపేందర్ గౌడ్, కృష్ణగౌడ్, రాజుయాదవ్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జయప్రదం చేయండి!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నినాదం న్యూస్ ):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ని జయప్రదం చేయాలని గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ అన్నారు.శనివారం రోజున జిల్లా బి. సి. సంక్షేమ శాఖా ఆదికారి సజీవన్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో రేపు జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను జిల్లాలోని గౌడ సోదరులు ఆదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ గౌడ్,మహేష్ గౌడ్,రాము గౌడ్,బుచ్చి రాములు గౌడ్,మధు గౌడ్,వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను రేప్ చేస్తే వెంటనే ఉరి తీయాలి

### -బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**కోదాడ,ఆగస్టు 17 (నినాదం న్యూస్):** భారతదేశంలో మహిళలను ఆడపిల్లలను చిన్నపిల్లలను రేప్ చేస్తే శిక్షను కఠినంగా అమలు చేయక పోవడం వల్ల రోజు రోజుకి మహిళల మీద అత్యాచారాలు పెరుగుతున్నా యని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామ కృష్ణ యాదవ్ అన్నారు శనివారం నాడు కోదాడలో విలేకరుల సమావే శంలో



మాట్లాడుతూ భారతదేశంలో రోజు రోజుకి అత్యాచారాలు హత్యలు మానభంగాలు పెరిగిపోతున్నాయని దీనికి ప్రధాన కారణం మద్యం గంజాయి సినిమా సోషల్ మీడియా ప్రధాన కారణమని అన్నారు దేశంలో రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నారని గతంలో జరిగిన సంఘటనలో కూడా నిందితులు మద్యం సేవించి అత్యాచారం చేశారని అన్నారు అరబ్ ఫారిన్ దేశాలలో అత్యాచారం చేస్తూ వెంటనే ఉరితీసి ఎన్కౌంటర్ చేస్తారని మన దేశంలో మాత్రమే శిక్షలు కోర్టులు తీర్పులు అంటూ ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కలకత్తాలోని మహిళా మేడికోని అతి దారుణంగా అత్యాచారం చేశారని ఈ ఘటనలో యావత్ దేశం మొత్తం ఖండించాల్సి ఉందని అన్నారు అత్యాచార నిందితులను వెంటనే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు దేశంలో జి రాష్ట్రంలో సంపూర్ణ మద్యపానం నిషేధం చేస్తే సినిమాల ప్రభావాన్ని తగ్గిస్తే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అంతేకాకుండా భారతీయ చట్టాలను కఠిన తరం చేయాలని అన్నారు


## నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ



**చౌటుప్పల్ ఆగస్టు 17(నినాదం న్యూస్ ) :** కోల్‌కతాలోని ఆర్జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ట్రైనీ మహిళా డాక్టర్‌పై అత్యాచారం హత్యకు నిరసనగా సంఘీభావం తెలియజేస్తూ శనివారం చౌటుప్పల్ ఐఎంఏ తరఫున నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రశాంతి మేడం ట్రెజరర్ కాటమరాజు, మిగతా డాక్టర్లు డాక్టర్ శ్వేత ప్రియాంక డాక్టర్ ఉమామహేశ్వరి డాక్టర్ అలివేలు డాక్టర్ సుభాషిణి డాక్టర్ సుమన్ కళ్యాణ్ డాక్టర్ రాజగోపాల్ డాక్టర్ పాండురంగం డాక్టర్ వీరన్న డాక్టర్ అశ్విని కుమార్ డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ రాజు మరియు ప్రతి యొక్క హాస్పిటల్ నుంచి పారామెడికల్ వైద్య సిబ్బంది ప్రజలు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది.ఇందులో భాగంగా క్యాండిల్ మార్చ్ నిర్వహిస్తూ గాంధీ పార్క్ నుంచి చౌటుప్పల్ బస్టాండ్ వరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భాన్ని వివరిస్తూ ఐఎంఏ డాక్టర్ లందరూ బాధితురాల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి తక్షణమే న్యాయం జరగాలని ఇకపై ఇలాంటి సంఘటనలు పునారోతం కాకూడదని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వైద్యులపై వైద్య సిబ్బందిపై దాడులు జరిగినట్టయితే ప్రభుత్వం వెంటనే స్పందించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ట్రైనీ డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను ఉరి తీయాలి

**చింతపల్లి, ఆగస్టు 17(నినాదం న్యూస్) :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఒక ట్రైనీ వైద్యురాలిపై అమానుషంగా, అరాచకంగా అత్యాచారం చేసి హతమార్చిన దుండగులను



ఉరితీయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైద్యురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, సంఘ సేవకులు, వివిధ వ్యాపార సంస్థల యజమానులు, వివిధ వాహనాల డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ప్రభుత్వాలు అండగా ఉండాలి

### -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు17 (నినాదం న్యూస్):**
పేద ప్రజలకు ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వాలు అండగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మార్వో, కార్పొరేటర్లు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్పోరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ లు లబ్ధిదారుల అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుకగా ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషంగా ఉందన్నారు, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సమయంలో ఇచ్చిన హామి ప్రాకారం కళ్యాణ లక్ష్మి పథకంలో అదనంగా ఒక్క తులం బంగారం ఇస్తామన్నారు, త్వరలోనే లబ్దిదారులకు అందజేస్తే పేద వారికి మరింత ఆర్థికంగా సహాయంగా ఉంటుందని అన్నారు. లబ్ధిదారులు మొత్తం 51 మంది లబ్దిదారులకు 1,00,116 %శ 51 =% 51,05,916 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు .కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, అనిల్ కిషోర్, మల్లేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, డిల్లి పరమేశ్ లక్ష్మణ్ యాదవ్, చారి, గిరి, సందీప్ రెడ్డి, జావేద్ సతీష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ స్థలాలను కాపాడండి

### -బీజేపీ నాయకుల విన్నపం



**అల్వాల్, ఆగస్టు 17 (నినాదం న్యూస్) :**
అల్వాల్ సర్కిల్ కంటోన్మెంట్ తోళ్ల కారా?నాలో ఉన్న నాలుగు ఎకరాల 32 గుంటల ఆబాది స్థలమును అన్యాక్రాంతం కాకుండా చూడాలని బిజెపి నాయకులు దండగుల వెంకటేష్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మార్వో రాములు కు వినతి పత్రం అందజేశారు. ఆ స్థలంలో స్థలమునకు సంబంధించిన సూచిక బోర్డులు ఉండేవని పరిశీలించి ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలము నాలుగు ఎకరాల 32 గుంటల స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు తహసిల్దార్ కార్యాలయం ఆర్డిఓ కార్యాలయము రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడా నిర్మించు కోవచ్చని వారన్నారు. పరిశీలించి తగు న్యాయం చేస్తానని ఎమ్మార్వో ఎస్ రాములు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున్ యాదవ్, ఆనంద్ ,అజిత్ సాయి, ప్రదీప్ ,మల్లేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, మోయి సుజాత , పద్మిని తదితరులు పాల్గొన్నారు

## మరిపెడలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**డోర్నకల్ /మరిపెడ ఆగస్టు 17(నినాదం న్యూస్):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారిపై బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న హింసకాండలకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు అన్ని హైందవ సంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ సంఘం వారు మాట్లాడుతూ హిందువులపై బంగ్లాదేశ్ లో జరుగుతున్న అత్యాకాండలకు నిరసనగా హిందూ సమాజం మొత్తం స్వచ్ఛందంగా వాణిజ్య వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా షాపులు మూసుకుని జై శ్రీరామ్ నినాదాలతో పట్టణ వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు.హిందువులను అతి కిరాతకంగా హత్యలు,హత్యాచారాలు చేస్తూ అతి కిరాతకంగా చంపుతున్నారని ఇప్పటికైనా హత్యా కాండలు ఆపకపోతే హిందూ సమాజం చూస్తూ ఊరుకోబోధని హిందూ సమాజం ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటుందని ఆ శాంతి మార్గంలోనే హింసలు చేస్తున్న వారికి సమాధానం చెప్పుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్తక వ్యాపారులు,కిరాణా కొట్టు వ్యాపారులు,ఫర్టిలైజర్ వ్యాపారులు,ధర్జీలు,స్టీలు తదితర వ్యాపారులు స్వచ్ఛంధ సంస్థలు,ప్రజా సంఘాల నాయకులు,హిందూ ఐక్య వేదిక సంఘాలు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

### -మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వరరావు ఇటీవల మరణించగా ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శనివారం వారి స్వగృహానికి వెళ్లి రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మీరు అధైర్యపడవద్దని మీకు కొండా దంపతులు అండగా ఉంటారని మనోధైర్యాన్ని కల్పించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి!

### రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నినాదం న్యూస్ ):**
ఓటర్ జాబితాలో రూపొందించడంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఓటరు జాబితా పై ఇంటింటా సర్వే నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఇలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో 2 దశలలో ఈ నెల 20 నుండి 28వ తేదీ వరకు ప్రీ రివిజన్ యాక్టివిటీస్, 29 నుండి రివిజన్ యాక్టివిటీస్ నిర్వహించాలని, మొదటి 30 రోజులలో ఇంటింటి సర్వే నిర్వహించి 18 సంవత్సరాలు వయసు నిండిన వారిని జాబితాలో నమోదు చేయడంతో పాటు ఒకే కుటుంబానికి చెందిన వారందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, బి.ఎల్.ఓ. యాప్ ద్వారా సర్వే చేసి వివరాల నమోదుపై తర్ఫీదు ఇవ్వాలని, ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి, శాసనసభ నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల వివరాలను పరిశీలించి వారి ద్వారా శిక్షణ అందించాలని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాను బూత్ స్థాయి అధికారులకు అందించి వారి పోలింగ్ కేంద్రం పరిధి మ్యాప్ ఇచ్చి ఇంటింటి సర్వే నిర్వహించేలా పర్యవేక్షిం చాల ని తెలిపారు. సెప్టెంబ ర్ 15వ తేదీలోగా ఇంటిం టి సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేం ద్రం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండే లా చూడాలని తెలిపారు. చిరు నామా మారిన ఓటర్ల వివరాలు పరిశీలించాలని, ప్రతి వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, సమావేశ సంబంధిత వివరాలను సి ఈ ఓ వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ. పి. నిష్పత్తి ఆధారంగా వివరాల నమోదు చేయాలని, వివరాల నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యచరణ ప్రకారంగా సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులకు కార్యచరణ ప్రకారంగా ఓటరు జాబితాలో వివరాల నమోదు, యాప్ వినియోగం, ఇంటింటి సర్వే అంశాలపై శిక్షణ అందించాలని, ఓటరు జాబితాలో వివరాల నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు వచ్చిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఈ నెల 20 నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఓటరు జాబితా పై ఇంటింటా సర్వే నిర్వహించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బి ఎల్ ఓ యాప్ నందు వివరాల నమోదుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల భూములు ఆక్రమణ

**బెల్లంపల్లి ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గతంలో కేటాయించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిలుక రాజనర్సు,మాజీ కౌన్సిలర్ బొల్లం పూర్ణిమ లు ఆరోపించారు.పట్టణంలో శనివారం బాధితులతో కలిసి వారు మాట్లాడారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సమీపంలోని ఇందిరానగర్ సర్వే170పిపి లో 1994నాటి గత మున్సిపల్ పాలకవర్గం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు తీర్మానం చేసి ఇచ్చిన 5ఎకరాల భూమిని కొంతమంది అక్రమార్కులు ప్లాట్లుగా చేసి క్రయ విక్రయాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.మున్సిపల్ కార్మికులకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో అప్పటి పరిస్థితులలో వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇండ్లు నిర్మించుకోలేకపోయారని,ఇదే అదనుగా భావించిన కొంతమంది భూ కబ్జాదారులు నిరుపేద కార్మికుల భూములను ఆక్రమించి లక్షల రూపాయలకు క్రయ,విక్రయాలు జరుపుతున్నారని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వం,మున్సిపల్ పాలకవర్గం,జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి భూమి కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపిన ప్రకారం మొదటి విడతలో బాగంగా మున్సిపల్ కార్మికులకు అవకాశం ఇవ్వాలని కోరారు.

## భరత్ కాలనీలో క్రీడామైదానం అభివృద్ధి చేయాలి

**బెల్లంపల్లి ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
సోమగూడెం భరత్ కాలనీలో క్రీడాకారుల అభివృద్ధి కోసం స్థానిక క్రీడా మైదానాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని స్థానిక క్రీడాకారులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.శనివారం వారు క్రీడమైదానం ఆవరణలో మాట్లాడుతు గత సంవత్సరం క్రీడా మైదానానికి ఓపెన్ జిమ్ వచ్చిన నేటి వరకు పనులు ప్రారంభం కాలేదని,ఈ గ్రౌండ్ కు సోమగూడెం(బి),సొమగూడెం(కె)లంబడి తండా,పెద్దన పెల్లి గ్రామ పంచాయితీ లకు చెందిన ప్రజలు క్రీడలు,వాకర్స్,చిన్నపిల్లలు, వివిధ ఉద్యోగాల కోసం క్రీడల్లో తర్ఫీదు పొందడానికి ప్రతిరోజు వందల మంది ఈ క్రీడమైదానానికి వస్తుంటారని తెలిపారు.ఈ మైదానంలో కనీస సౌకర్యాలు లేకున్నా గతంలో 8మంది వాలీబాల్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎంపికయ్యారని,అందుకే ఈ క్రీడామైదానంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే మరి కొంతమంది క్రీడాకారులు తమ నైపుణ్యానికి పదును పెట్టి జాతీయస్థాయిలో రాణిస్తారని వారన్నారు.నేటి ఆధునిక కాలంలో ప్రజల ఆరోగ్యాలు కల్తీ ఆహారంతో చెడిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తమ ఆరోగ్యాలు కాపాడుకోవడం కోసం తగిన శారీరక శ్రమ ఎంతో మేలు చేస్తుందని,అందుకే ప్రజల ఆరోగ్యాలను పరిగణనలోకి తీసుకొని స్థానిక



ఎమ్మెల్యే,ప్రభుత్వ,సింగరేణి అధికారులు ఈ క్రీడామైదానం ఆవరణలో ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్,గడ్డి తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సంకె రవి,మద్దెల భానేష్,అజ్మీరా శ్రీనివాస్,ప్రేంకుమార్,లకావత్ రాజేష్,శివ కుమార్,తులసిరాం,సాయి కుమార్,రమేష్,కిరణ్,అశ్విన్,చందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికై ఎమ్మెల్యేకు వినతి

**బెల్లంపల్లి ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కళాశాల ప్రిన్స్ పల్ గా నూతనంగా నియమించబడిన కాంపల్లి శంకర్ తన ఆధ్యాపక బృందంతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే తో మాట్లాడుతు కళాశాలలో అదనపు తరగతి గదులు,వసతి గృహాలు,ఆడిటోరియం నిర్మాణం కోసం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.సుమారు 8వందల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,కళాశాలలో తరగతి గదులు సరిపోక చాలా ఇబ్బందికరంగా ఉందని వివరించారు.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాలు లేక విద్యార్థులు చాలా దూర ప్రయాణ చేస్తు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని వివరించారు.కళాశాలలో ఎలాంటి కార్యక్రమం నిర్వహించాలన్నా ఆడిటోరియం లేక ఇబ్బంది అవుతుందని తెలియజేశారు.విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ఎదుట ప్రధాన రహదారిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వ డిగ్రీ



కళాశాలలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి,వసతుల కల్పనకు తన పరిధి మేర అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.అదేవిధంగా అదనపు తరగతి గదులు,హాస్టల్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేశారు.

## పోడు భూముల హక్కులకై విధివిధానాల రూపకల్పన!

- రాష్ట్ర అటవీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కొండా సురేఖ




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నినాదం న్యూస్ ):**
పోడు భూముల లో వ్యవసాయ సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధివిధానాలు రూపకల్పన చేయడం జరుగుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), అటవీశాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పోడు భూముల సమస్య పరిష్కరించి అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధివిధానాలు రూపకల్పన చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులలో అర్హులైన వారిని గుర్తించాలని, భూముల విషయంలో ఏవైనా వివాదాలు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోడు భూముల పట్టా కొరకు గతంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి కమిటీల ద్వారా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అనర్హులు ఆర్. ఓ. ఎఫ్. ఆర్. పట్టా పొందినట్లయితే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా అటవీ, గిరిజన సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటవీ శాఖ అనుమతులు రహదారుల నిర్మాణాలకు చర్యలు చేపట్టడంతో పాటు అడవుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అటవీశాఖ అధికారులుపాల్గొన్నారు.

## ఆశాలపై అధికారుల వేధింపులు అరికట్టాలి

**బెల్లంపల్లి ఆగస్టు 17 (నినాదం న్యూస్)**
జిల్లాలో ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి హాజరై మాట్లాడుతు జిల్లాలో ఆశాలపై కొంతమంది అధికారుల వేధింపులు తీవ్రంగా ఉన్నాయని,ఈ మధ్య కాలంలో బెల్లంపల్లిలో మధు అనే సూపర్ వైజర్ సమ్మక్క అనే ఆశా వర్కర్ ను గత కొన్ని నెలల నుండి వేధింపులకు గురి చేయడం అందువల్ల ఆమే అనారోగ్యంతో ఆసుపత్రిపాలైందని,ఈ విషయంపై గత వారంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాం కాని జిల్లా అధికారులు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ముఖ్యంగా జిల్లాలో ఆశాలను ఎఎన్ని లు టార్గెట్ చేస్తున్నారని,ఏదైనా అత్యవసరం ఉంటే సెలవులు ఇవ్వాలని అడిగితే ఇవ్వమని,సబ్ సెంటర్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విధులు చేయాలని,స్మూటం డబ్బాలు కూడా ఆశాలే మోయాలని ఇలా అనేక ఇబ్బందులు ఆశాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## అంబేద్కర్ విదేశీ విద్య నిధి పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన / చివరి సంవత్సరం చదువుతున్న వారు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్ ల్యాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, దక్షిణ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్‌లో https://telanganae pass-cgg. gov.in వెబ్ సైట్ ద్వారా అక్టోబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అత్యచారానికి నిరసనగా వైద్య సిబ్బంది ర్యాలీ!




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్ )**
కోల్ కత్తలో మెడికల్ కాలేజి లో జరిగిన హత్యాచారనికి నిరసనగా, శనివారం రోజున ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యలో ఆసిఫాబాద్ పట్టణం లోని వైద్య సిబ్బంది,వైద్యులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ. ఎం. ఏ.నాయకులు,వైద్యులు మాట్లాడుతూ,హత్యాచారానికి పాల్పడ్డ నిందీతులను కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పై దాడి చేసే వారిపై కఠినంగా శిక్షంచాలని, అటువంటి వారి పై చర్యల కోసం పతిష్ట చట్టాలను తేవాలని కోరారు. హత్యాచారం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది కె రక్షణ లేకుండా పోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు, దేశం లో ఎదో ఒక చోట, ప్రతినిత్యం హత్యాచారం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని, అలాంటి సంఘటలను పునరావృతం కాకుండా, కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై పటిష్టమైన చర్యలు చేపట్టాలి!

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్ )**
సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాశబోయిన సురేష్ లతో కలిసి అన్ని మండలాల ప్రత్యేక అధికా రులు, తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ పర్యవేక్షకులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వ్యాధుల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాలు, రీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించి అదుపులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల సమయంలో రహదారుల సౌకర్యం లేక గర్భిణీలు ఇబ్బందులు పడే ప్రాంతాలను గుర్తించి వారిని ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు, గ్రామపంచా యతీల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రతిరోజు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేలా చూడాలన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతి రూపమే రక్షాబంధన్

- బిజెపి మండలాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని ఇల్లందకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, సిరిసేడు అన్నీ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల మధ్య బంధాన్ని చాటే పండుగ రాఖీ పండుగ అని తెలిపారు రాఖీ అంటే రక్షణ అని అర్థం బంధన్ అంటే సూత్రం కట్టడం అని అర్థం అని, ఈ రాఖీ పండుగనే రక్షాబంధన్ అని పిలుస్తారన్నారు.. అన్నదమ్ములు విజయం వైపుగా అడుగులు వేయాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని రాఖీ కడుతుంది సోదరి అని పేర్కొన్నారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష మరియు మనిద్దరం దేశానికి రక్ష అని విద్యార్థులతో పలికిస్తూ ఒకరినొకరికి రక్షాబంధన్ కట్టించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, దురిశెట్టి ఓంకార్, కొత్త శ్రీనివాస్, స్వామి దాసు, మామిడి విజయ్ రెడ్డి, సమ్మెట వికాస్, శీలం సాయి తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్లో ముందస్తు రక్షాబంధన్



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా ప్రపంచంలో అన్నా చెల్లెల బంధం గొప్పదని అన్నా చెల్లెలు మధ్య ప్రేమ ఆప్యాయతలు ఎల్లవేళలా ఉండాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన ఇరిగేషన్ ఎస్ఈ



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్)**

నీటిపారుదలశాఖ కరీంనగర్ సర్కిల్ – 2 పర్యవేక్షక ఇంజినీర్ ఎస్ఈ పి.రమేశ్ శనివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్ఎండీ కాలనీలోని ఇరిగేషన్ సర్కిల్ 1లో కార్యనిర్వాహక ఇంజినీర్ గా పని చేస్తున్న రమేశ్‌కు ప్రభుత్వం ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ కరీంనగర్ ఇరిగేషన్ సర్కిల్ 2 ఎస్ఈగా బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఎల్ ఎం డీ కాలనీలోని ఇరిగేషన్ సర్కిల్ 2 పర్యవేక్షక ఇంజినీర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా మర్యాద పూర్వకంగా కలిసినప్పుడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎస్ఈకి అభినందనలు తెలియజేశారు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్ )**

స్థానిక అల్గునూర్ పారమిత స్కూల్లో విద్యార్థులు ఘనంగా రక్షా బంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇకో ఫ్రెండ్లీ రాఖీల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా వివిధ రంగురంగుల దారాలు, పూసలు ఇతర అలంకరణ సామగ్రిని ఉపయోగించి అందమైన ఆకృతులలో తయారు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థినులు విద్యార్థులకు మధ్య సోదర బంధాన్ని బలోపేతం చేసే విధంగా రాఖీ కట్టి మిఠాయిలు పంచారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ .ప్రసాదరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ ఐక్యత ముఖ్యమైన విలువలను చాటేది ఈ రాఖీ పండగ అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పాఠశాల వాతావరణానికి ఆనందం ఉత్తేజాలు అందించడమే కాకుండా విద్యార్థులలో సాంస్కృతిక,సృజనాత్మక అవగాహన కలుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి యు.ఎం ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కలకత్తాలో వైద్య విద్యార్థిపై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- ట్రస్మా అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు
- సేవ్ గర్ల్స్ ,సేవ్ వుమెన్ నినాదాలతో దద్దరిల్లిన జమ్మికుంట
- ట్రస్మా, ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన






**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

సేవ్ గర్ల్స్, సేవ్ వుమెన్ అంటూ నినాదాలతో శనివారం పలు ప్రైవేట్ సంస్థల విద్యార్థిని విద్యార్థులు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో భారీగా ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేశారు. కలకత్తాలో వైద్య విద్యార్థి ని అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు (ట్రస్మా) ఆధ్వర్యంలో భారీగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ మాట్లాడుతూ, ఆడపిల్లను ఉన్నత చదువుల కొరకు సొంత ఊరును వదిలిపెట్టి బంగారు భవిష్యత్తు కొరకు ఉన్నత విద్య కొరకు దూర ప్రాంతాలకు పంపించడం జరుగుతుందని కొంతమంది కామందులు ఒంటరి మహిళలపై దాడులు జరిపి పాశవీకంగా అత్యాచారం చేసి సభ్య సమాజం తలదించుకునే విధంగా హత్య చేయడం సిగ్గుమాలిన చర్య అని వారు అన్నారు. కలకత్తాలో వైద్య విద్యార్థిని పై హత్య అత్యాచారం చేసిన దుండగులను ఉరితీయాలని వారు అన్నారు. ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తల్లిగా చెల్లిగా అమ్మగా మనల్ని పెంచి పోషించిన మహిళల పట్ల కొంతమంది రాక్షసులు చేస్తున్న ఇలాంటి పనుల వల్ల సభ్య సమాజం తల దించుకోవాల్సి వస్తుందని వారు అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆడపిల్లలను తల్లిదండ్రులు చదివించ లేని పరిస్థితి వస్తుందని వారికి భరోసా కలగాలంటే ఇలాంటి నిందితులను నడిరోడ్డుపై ఉరితీయాలని వారు అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఎంతో మందికి సేవ చేయాలని డాక్టర్ వృత్తిని ఎంచుకొని చదువుకుంటున్న ఒక మహిళ వైద్య విద్యార్థి కామాంధుల చేతుల్లో బలి కావడం బాధాకరమని వారు తెలిపారు.వైద్య విద్యార్థినికి వారు ఘన నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలంటే ఆమెకు అన్యాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రతాపరెడ్డి ముసిపట్ల తిరుపతిరెడ్డి బన్నీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిందితుని బహిరంగంగా ఉరి తీయాలి

- ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్)**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో ఆర్జీ కర్ ఆస్పత్రిలో దుర్మార్గులు, సంఘ వ్యతిరేఖ దొంగలు జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు కరీంనగర్ జిల్లాలో రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు దేశంలో ఎక్కడో ప్రతి రోజు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది పెండ్యాల అంజయ్య, హ్యూమన్ రైట్స్ ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగిలి సతీష్, మాజీ ఎంపిటిసి దోబ్బ ల మధు, దేశరాజ్ పల్లి ఏనుగు లక్ష్మీ నారాయణ, మహేష్, డి. శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబుచే ప్రశంసలు



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్)**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులను ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా యంత్రాంగం రథసారధి శ్రీమతి పామెల సత్పతి, ఐ.ఎ.ఎస్ ఇతర అధికారుల నుండి ప్రశంసలు పొందారు. ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపుదలకై అనేక పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అనేక ప్రోత్సహకాలను అందజేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో చాలా జయప్రదం అవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు చెందిన యస్. సాయిశిక్ మరియు వై. సాయి సౌభిత్, 7వ తరగతి చాలా అద్భుతమైన ఆలోచనతో గ్రాస్ కటింగ్ మెషిన్ నమూనాను తయారు చేసి అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చి ప్రశంసా పత్రాలను సాధించారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సైన్స్ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీలలో ఘనవిజయాలే లక్ష్యంగా ఉత్సహపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహింపబడిన ఇంటింటా ఇన్నోవేషన్లోని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో విద్యార్థులు చాలా విశిష్టంగా సమాచారాన్ని అందించి ప్రశంసాపత్రాలను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ నెల 15వ ఆగష్టున స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రదర్శనను తిలకించిన అనంతరం హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురికి ప్రశంసా పత్రాలను అందజేసారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని తద్వారా పోటీతత్వాన్ని పెంపొందించవచ్చని, సామాజిక అవగాహన కల్పించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థులను సన్మానించిన మంత్రివర్యులకు జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలతో ముందంజలో నిలచి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీలో రైతులకు కాంగ్రెస్ సర్కార్ మోసం

- ప్రచారం కొండంత రుణమాఫీ గోరంత
- రుణమాఫీపై రేవంత్ రెడ్డి సర్కార్ శ్వేతపత్రం విడుదల చేయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని,దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడలేదని, గోరంత రుణమాఫీ చేసి, కొండంత ప్రచారం చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం జమ్మికుంటలో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహించిన సమావేశంలో రైతు రుణమాఫీ అంశంపై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్-09 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తాన్నన్న రేవంత్ రెడ్డి మాట మీద నిలబడలేదన్నారు. ‘డిసెంబర్-09న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిందని, ఆగస్టు-15తేదీ వరకూ 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టి, 9వేల కోట్లు కోత పెట్టిందన్నారు. రుణమాఫీ విషయంలో ఎవరూ నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిందన్నారు. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం, మోసమే నా విధానం, మాట తప్పడమే నా నైజం అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని బట్టబయలు చేసుకున్నడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా..?. రూ. 17,869 కోట్లు మాత్రమే అవుతాయా?. ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్దం అని తేలిపోతున్నదని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని దగా చేశారనన్నది స్పష్టంగా తేలి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి రైతు ద్రోహానికి మాత్రమే కాదు.. దైవ ద్రోహానికి పాల్పడ్డారని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి.. మాట తప్పిన రేవంత్ రెడ్డి చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కట్కూరి అశోక్ రెడ్డి,బండి కోటేశ్వర్,గుర్రం సంతోష్,తూర్పాటి భాస్కర్,బండి సంపత్ రాణా ప్రతాప్, వడిగే రాకేష్,మామిడి విజయ్ అడేపు వినయ్ కుమార్,వెంకటేష్,దేవేందర్,రాము,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్



**జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమంతో కూడిన ప్రజాపాలన కొనసాగుతుందని ఈ పాలనను చూసి ఓర్వలేక ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రభుత్వంపై టీఆర్ఎస్ నేతలు అవాకులు చావాకులు పేలుతున్నారని వారు అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని వారు అన్నారు. ఈ పథకానికి తూట్లు పడాలని మొదటి నుంచి అనవసరమైన కల్పితాలను ప్రచారం చేస్తూ ఓవైపు ప్రజలను మరోవైపు మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వారు అన్నారు. గత మూడు రోజుల క్రితం కేటీఆర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రికార్డింగ్ డ్యాన్సులు చేసిన మాకు పర్వాలేదు అన్న విధంగా మాట్లాడడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని చూసి గర్వపడుతున్నాయని భారత దేశంలోని మహిళలకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఇచ్చే గౌరవం ఇదేనా అని వారు అన్నారు. మహిళలతో పెట్టుకుంటే రాజ్యాలే కూలిపోయాయని ఇప్పటికే మిమ్మల్ని ప్రజలు పక్కన పెట్టినప్పటికీ మీలో మార్పు రాలేదని రాబోయే రోజుల్లో మీరు భూస్థాపితం కాక తప్పదని వారు హెచ్చరించారు. ఇంకొకసారి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిని రవి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పాపిరెడ్డి లింగారెడ్డి మండ అశోక్ గౌడ్, ముద్దమల్ల రవి చిన్నింటి నాగేంద్ర పాతకాల అనిల్ పంజాల అజయ్ భువనగిరి ప్రశాంత్‌తో పాటు పలువురు మైనా నేతలు తోట స్వప్న బుర్రవాణి పాత లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సుడాకు రావలసిన రెవెన్యూ విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు

- అక్రమార్కులకు నోటీసులు జారీ చేయాలన్న సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి
- సుడా పరిధిలో ఎల్ఆర్ఎస్,ప్లానింగ్ అభివృద్ధి పనులపై సమీక్ష



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్)**

సుడా పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇరవై రెండు వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంభందించి,టిఎస్ బిపాస్ పర్మిషన్లపై మరియు అభివృద్ధి పనులపై చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమీక్ష చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంభందించి పూర్తి వివరాలు సేకరించాలని హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని దరఖాస్తుదారులను సంప్రదించి ప్రదేశాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.టిఎస్ బిపాస్ ద్వారా పొందిన పర్మిషన్లలో అవకతవకలు ఉంటే నోటీసులు జారీచేసి సరిచేయాలని పేర్కొన్నారు. సుడాకు చెల్లించాల్సిన రుసుము వసూలు విషయంలో నిక్కచ్చిగా ఉండాలని అదేవిధంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. అత్యవసర పనులు ఎక్కడెక్కడ అవసరమో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిపివో రవీందర్,సిపివో కోటేశ్వరావు, డిటిసిపి ఆంజనేయులు,ఎస్ఈ రాజ్ కుమార్,ఈఈ రొడ్డ యాదిగిరి, ఏఈ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## హరిష్ రావు క్యాంప్ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య

- బిఆర్ఎస్ జిల్లా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్ )**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అధికారిక క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ నేతలు చేసిన దాడి పిరికిపంద చర్యగా భావిస్తున్నామని బిఆర్ఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి జిల్లా పార్టీ మీడియా సెల్ ఇంచార్జ్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గత పది సంవత్సరాలు ఎక్కడకూడ హింసకు తావులేకుండా ప్రజాస్వామ్య బద్దంగా వారి పాలన సాగిందన్నారు.ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ హింసను ప్రేరేపిస్తుందన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, వారికి సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎన్ఆర్ఐ మొహమ్మద్ నుస్రత్ హుస్సేన్

**కరీంనగర్, ఆగస్టు 17(నినాదం న్యూస్ )**

కరీంనగర్ సిటి 36 డివిజన్‌కి చెందిన ఎన్ఆర్ఐ మొహమ్మద్ నుస్రత్ హుస్సేన్ 54 డివిజన్ కశ్మీర్ గడ్డలోని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజ్ పార్టీ ఖండువ కప్పి పార్టీలోకి స్వాగతం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన ఎన్ఆర్ఐ నస్రత్ హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెదలకోసం చేస్తున్న డెవలప్మెంట్ రైతుల కోసం 2 లాక్స్ రుణమాఫీ ఇలా మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎన్ఆర్ఐలకు కూడ అండగా ఉంటామని సిఎం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీల సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ కలిమొద్దీన్, జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ కరీం,ఎండీ జలీల్ తదితరులు పాల్గొన్నారు.










# గోల్లపాడు.. పారిశుద్ధ్యం గోడు

**మొదటిపేజీ తరువాయి**

ఏడాది దాటుతున్నా నేటి వరకు గ్రామంలో ఉన్న సైడ్ రైన్లలో శుభ్రత కొరవడటంతో తీవ్ర దుర్వాసన వస్తున్నాయి. దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానిక ప్రజానీకం అంటు రోగాల పాలవుతున్నారు. దీంతో గ్రామంలో ఉన్న ప్రతి నివాసంలో ఒకరో ఇద్దరూ జ్వర పీడితులవుతున్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య పనులు లోపించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గోలపాడు కార్యదర్శి ఆదిశగా దృష్టి పెట్టడంలేదు. ఆయన నిర్లక్ష్యం గ్రామ ప్రజలకు శాపంగా మారింది.

వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అంటు రోగాలు సంభవించకుండా ముందస్తుగా గ్రామంలో బ్లీచింగ్ చల్లాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కార్యదర్శి ఆ పనులు నిర్వహించకుండా కాల యాపన చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు మండల అధికారికి సైతం ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ గ్రామ కార్యదర్శి పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టకపోవడం శోచనీయం.

**లక్షలతో నిర్మించి గాలికొదిలేసారు**

గ్రామంలో ఉన్న యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి ప్రతి గ్రామంలో క్రీడ మైదానాలు నిర్మించారు. దీనిలో భాగంగా గోళ్లపాడు గ్రామంలో సుమారు నాలుగు లక్షల నిధులు ఖర్చుపెట్టి క్రీడ మైదానం ఏర్పాటు చేశారు. గ్రామానికి కూత వేటులో ఈ క్రీడా మైదానం ఉన్నప్పటికీ దాని ఆలనా పాలన చూడకపోవడంతో పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. దీంతో ఆ క్రీడా మైదానంలో విష పురుగులు తిరుగుతున్నాయని భావించి అటువైపు ఎవరూ వెళ్ళడంలేదు. పంచాయతీ సిబ్బందితో దానిని శుభ్రం చేయించవలసిన సదరు గ్రామ కార్యదర్శి అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత గ్రామ కార్యదర్శి పై ఉంటుంది, కానీ గొల్లపాడు కార్యదర్శి ఇవేమీ పట్టించుకోకుండా పంచాయతీ కార్యాలయానికి వచ్చి మమ అని వెళ్ళిపోతున్నారు. ప్రతిరోజు గ్రామానికి వచ్చి పారిశుద్ధ్య పనులతో పాటు ఇతర పనులను పర్యవేక్షించాల్సిన ఆ అధికారి అలా చేయకపోవడం ప్రజలకు శాపంగా మారింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ గ్రామ కార్యదర్శి పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పలువురు కోరుతున్నారు.

# మహిళా కమిషన్ ఎదుట హాజరవుతా



**మొదటిపేజీ తరువాయి**

ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యంపై కేటీఆర్ మాట్లాడుతూ.. 'బస్సుల్లో కుట్లు అల్లికలే కాదు, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు చేసుకున్న మాకు అభ్యంతరం లేదు' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఆయనకు మహిళ కమిషన్ నోటీసులు జారీ చేసింది. అలాగే రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తర్వాతి రాజకీయ మజిలీ బీజేపీయేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన తనబృందంతో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే ఎందుకు భయమో అసలు కారణాన్ని రేవంత్‌రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితుల వద్ద బయటపెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు.

తాను పుట్టింది బీజేపీలోనేనని..చివరికి బీజేపీలోనే తన రాజకీయం ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్‌షాలకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. తాను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని.. అదే జెండా కప్పుకొని చనిపోతానని మోదీతో చెప్పింది.. వాస్తవమా..? కాదా.. ? రేవంత్ చెప్పాలన్నారు. ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిందేనని కేటీఆర్ అన్నారు. ఇకపోతే రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని.. గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు అందజేస్తామని కెటిఆర్ అన్నారు. కేటీఆర్ శనివారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డి లాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక మీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది.. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు. రరుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు.. రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని.. రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిం దని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని.. వివరాలను కలెక్టర్లకు అందజేస్తామని.. ఆ తర్వాత ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలుపెడుతామని.. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రతి మంత్రి నియోజకవర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామన్నారు.

## 1.20లక్షల ఫిర్యాదులు

మా కాల్ సెంటర్‌కి దాదాపు 1.20లక్షల ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఒక ప్రొఫార్మా తయారు చేసి.. దాని ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కానీ బాధ్యతలు తీసుకుంటారన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి ఈ సమాచారాన్ని నేరుగా సేకరిస్తాయన్నారు. కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని.. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాని నుంచి దృష్టి మళ్లించేలా అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలను కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. సీఎం వందశాతం రుణమాఫీ పూర్తి అయిందని చెబుతుంటే.. ప్రభుత్వం రుణమాఫీ కానీ వాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు పెట్టడం డొల్ల వైఖరికి నిదర్శన మన్నారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయించడం దేనికి నిదర్శనమని నిలదీశారు. కేసీఆర్ గవర్నమెంట్ ఉన్న సమయంలో ఫాక్స్ కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం కారణంగా ఫాక్స్ కాన్ ఏమైనా వెనక్కి వెళ్లిపోయిందా..? 40వేలతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ని బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంస్థ చెప్పటం దేనికి నిదర్శనం నిలదీశారు. ఫాక్స్ కాన్ పెట్టుబడులపైన, విస్తరణపై ప్రభుత్వం నిజనిజాలను బయటపెట్టాలని.. తదుపరి విస్తరణను ఫాక్స్ కాన్ సంస్థ చేస్తుందా ? లేదా ? సీఎం చెప్పాలన్నారు. సీఎం, రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిన మాటలు, చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే ఫాక్స్ కాన్ కంపెనీ బెంగళూరుకి పోయిందా ? అనిపిస్తుందన్నారు.

# కాళేశ్వరంపై మొదలైన విచారణ

## కమిషన్ ముదు హాజరైన వి. ప్రకాశ్ ఎలాంటి అక్రమాలు లేవని వివరణ

హైదరాబాద్:

కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతం చేసింది. దీని కోసం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ శుక్రవారం సాయంత్రమే హైదరాబాద్‌కు చేరుకున్నారు. విచారణ ఆలస్యం కాకూడదని ఆయన రెండు వారాలపాటు నగరంలోనే మకాం వేయనున్నారు. విచారణలో భాగంగా పలువురు అధికారులు, ఇంజినీర్లు, ప్రైవేటు వ్యక్తులకు కమిషన్ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్ విచారణలో భాగంగా హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌లోని కమిషన్ ఎదుట హాజరయ్యారు. కమిషన్ ఎదుట హాజరై పలు అంశాలపై వివరణ ఇచ్చారు. కమిషన్ విచారణ అనంతరం బయటకు వచ్చిన జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..'కమిషన్ అడిగిన ప్రశ్నలు అన్నింటికీ సమాధానం ఇచ్చాను. తెలంగాణ భవిషత్ కోసమే అన్ని ప్రాజెక్టులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రీ`డిజైన్ చేశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కట్టాలని కేసీఆర్ మదిలో ఉండేది. కానీ మహారాష్ట్ర ఆ ప్రతిపాదనలకు ఒప్పుకో లేదు. స్టోరేజీ లేకపోవడం వల్ల తుమ్మిడిహట్టి నిర్మాణం ఆలోచన ముందుకు వెళ్లలేదు. సీడబ్ల్యూసీ చెప్పినట్లు 164టీఎంసీల్లో 64టీఎంసీలు తెలంగాణవి కాదనే విషయం రిపోర్టుల్లోనే ఉంది. వార్ధా నది బ్యారేజీ రూ.2,500కోట్లతో నిర్మాణం అవుతుంది.. తుమ్మిడిహట్టికి రూ.7,500ఖర్చు అవుతుందని కేసీఆర్ హయాంలో అంచనా వేశాం. 'వి' ఆకారంలో బ్యారేజీ కట్టడం సాధ్యం కాదు కాబట్టే కట్టలేదు. తుమ్మిడిహట్టి వద్ద 54టీఎంసీల నీటి లభ్యతే ఉంటుందని అన్ని ఆధారాలు చూపించాను. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణ, గోదావరి బేసిన్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 17లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి జరగలేదు. నేను కమిషన్ ముందు చెప్పిన వాటిని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని అన్నారు. ఈనెల 26న సాక్ష్యాలతో సహా మళ్లీ కమిషన్ ఎదుట హాజరవుతా' అని చెప్పారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి

## వెంకయ్య సేవలను కొనియాడిన ధన్‌ఖడ్

నెల్లూరు :

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ నెల్లూరులో పర్యటించారు. శనివారం ఉదయం అక్షర విద్యాలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనస్వాగతం పలికారు. స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ..సంక్షేమ కార్యక్రమాల కోసం వెంకయ్యనాయుడు జీవితం అంకితం చేశారు. గ్రామీణ భారతంలో సేవకు ఆయన అంకితమయ్యారు. సమరయోధుల కలలు నేడు సాకారమవుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు.

# కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశశ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారంఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడిరచింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో ఓపీ సేవలు నిలిచిపోవటంతో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు.వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు.సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం వైద్య సేవలను నిలిపివేస్తుంటారు. కానీ కోల్‌కతా ఘటనపై ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు 24 గంటల పాటు ఓపీ సేవలను నిలిపివేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు తెలంగాణలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తోంది. కోల్‌కతా ఘటన అత్యంత హేయమని, బాధ్యులను ఇప్పటిరవకు గుర్తించకపోవడం, వైద్యులకు తగిన భద్రత, రక్షణ లేకపోవడం అన్యాయమని ఐఎంఏ నాయకులు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్‌లోని ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.వైద్యులు, వైద్య సిబ్బంది నిరసన ప్రదర్శనలు చేశారు. కోల్‌కతా ఘటనపై సీబీఐ విచారణను వేగవంతం చేసి నిందితులందరినీ అరెస్ట్ చేయాలని వైద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఐఎంఏ పిలుపుతో శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ఓపీ సేవలను నిలిపివేస్తున్నట్లు రాష్ట్రంలోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రులు ప్రకటించాయి.



# యధావిధిగా విద్యుత్ బిల్లులు చెల్లింపు

అంతకు ముందు ఈ బిల్లు చెల్లించేందుకు పెద్ద యుద్ధాలే జరిగేవి. అయితే ఈ మధ్య కాలంలో డిస్కంలు తీసుకున్న నిర్ణయం చాలా వివాదాస్పదమైంది. డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా బిల్లులు చెల్లించడానికి వీల్లేదని చెప్పడంతో చాలామంది కన్ఫ్యూజ్ అయ్యారు. ఇబ్బంది పడ్డారు. రెండు నెలల క్రితం కరెంటు బిల్లులు డిజిటల్ పేమెంట్ యాప్స్ ద్వారా కాకుండా నేరుగా గానీ లేదా అధికారిక వెబ్‌సైట్స్ ద్వారా అయినా చెల్లించాలని కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే కొందరు ఇప్పటికీ కొత్త విధానానికి టర్న్ అవ్వలేదు. మరికొందరు నేరుగా వెళ్లి చెల్లిస్తున్నారు. ఇంకొందరు డిస్కమ్‌లు సూచించిన వెబ్‌సైట్, యాప్ ద్వారా చెల్లిస్తున్నారు. దీని వల్ల కరెంటుబిల్లు చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపించింది. చాలా వరకు బకాయిలు పేరుకుపోయాయి. డిస్కంలు సూచించిన యాప్స్, వెబ్‌సైట్ సరిగా పనిచేయడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువ అయ్యాయి. ఇలా అన్ని విధాలుగా ఇబ్బంది ఎదురుకావడంతో డిస్కంలు పునరాలోచించుకున్నాయి. వినియోగదారులు అలవాటు పడిన విధానంలో కాకుండా మార్పులు చేసి తప్పు చేశామని భావించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేందుకు పాత విధానంలోనే కరెంటు బిల్లులు చెల్లించుకోవచ్చని సెలవిచ్చాయి. ఫోన్‌పే, గూగుల్‌పే, అమెజాన్ పే, పేటీఎం ఇలా వివిధ డిజిటల్ పేమెంట్స్ ద్వారా బిల్లులు చెల్లించ వచ్చని పేర్కొన్నాయి. చేసిన తప్పు గ్రహించిన ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవడంతో అటు వినియోగదారులు కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. విషయాన్ని అందరికీ తెలిసేలా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటనలు పెట్టారు. సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టారు.



# మైనింగ్ రంగాల్లో సింగరేణిని విస్తరించాలి

పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించు కోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తీ డీపీఆర్‌లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని విక్రమార్కకు వివరించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్‌లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని భట్టి ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ పాల్గొన్నారు.

# దసరా నుంచి స్కిల్ వర్సిటీలో శిక్షణ

హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దసరా పండగ నుంచి కోర్సులు ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా దాదాపు 20కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆమె వెల్లడిరచారు. ప్రాథమికంగా ఆరు కోర్సులను ముందుగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు సీఎస్ వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధివిధానాలు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై శనివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడిరచారు. ముచ్చర్ల వద్ద కేటాయించిన 57ఎకరాల స్థలంలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన విషయాన్ని సీఎస్ గుర్తు చేశారు. నిర్మాణ పనులు ముగిసేంతవరకు తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహిస్తామని శాంతి కుమారి తెలిపారు. తరగతులను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, నాక్ లేదా నిథమ్ కళాశాలలో నిర్వహిస్తామని ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రాను, కో`ఛైర్మన్‌గా శ్రీనివాస సి.రాజును నియమించినట్లు పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20కోర్సులను ప్రారంభించేం దుకు ప్రణాళికలు రూపొందించినట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడిరచారు. తొలుత స్కూల్ ఆఫ్ ఈ`కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలో సర్టిఫికెట్, డిప□`లొమా కోర్సులను ప్రారంభిస్తామని సీఎస్ శాంతి కుమారి పేర్కొన్నారు. దేశంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, ఎన్ఏసీ, డా.రెడ్డి, టీవీఏజీఏ, అదానీ, సీఐఐ కంపెనీలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించాయని ఆమె వెల్లడిరచారు. ఈ సంస్థలు తమ కంపెనీల్లోని వివిధ విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ లోగో, వైబ్‌సైట్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎస్ శాంతి కుమారి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేశ్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొ.వెంకటరమణ, శ్రీనిరాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవకుడికి అరుదైన గౌరవం
### -ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లోవిధులునిర్వహి స్తున్న ఎస్సై శ్రావణ్ కుమార్ కుఅరుదైన గౌరవం దక్కింది.ఒకే సంవత్సరం 2024 జనవరి 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మొదటిసారి ప్రశం సా పత్రం తీసుకున్నారు.అలాగే ఆగస్టు 15 స్వా తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను గుర్తిం చి పెద్దపల్లి కలెక్టరేట్ లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, పె ద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు.ఎస్సై శ్రావణ్ కుమార్ 1వ తరగతి నుండి ఇంటర్ వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోచదివి,పె ద్దపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా లో బిటె క్ వరకు విద్యాభ్యాసం చేశారు.చిన్నతనం నుం డి కష్టపడే తత్వాన్ని అలవరుచుకున్న ఆయన, ఉన్నత శిఖరాలను అధిరోహించాడు.కష్టం తో కాకుండా ఇష్టంతో చదివి తన చిరకాల వాంఛ నెరవేర్చుకున్నారు.పోలీస్ శాఖలో ఎస్సైగా విధు ల్లో చేరారు.ఈ క్రమంలోభూపాల్ పల్లి జిల్లా నుం డి పెద్దపల్లి జిల్లా బదిలీలో భాగంగా సుల్తానా బాద్ లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి క్రిమిన ల్స్ పై కఠినత్వం,ప్రజలపై మమకారం,వృత్తి ధ ర్మంలో నీతి నిజాయితీగా పేరు ప్రఖ్యాతిని గడి స్తూ,ఫ్రెండ్లీ పోలీసు అనే పదానికి నిలువెత్తు ప్రతి రూపంగా నిలిచారు.ఎస్సైగా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి గంజాయి,మత్తుమందు పదార్థా లను చాకచక్యంగా పట్టుకున్నారు.ఎస్ఐ కి ప్రశం స పత్రం రావడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చే స్తూ,శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ జూపల్లి తిరుమలరావుకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా సీనియర్ వాలీబాల్ అసోసియే షన్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు కి సుల్తా నాబాద్ మండలం బొంత కుంటపల్లి గ్రామ యు వత, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమల రావు యువత, క్రీడాకారుల కోరిక మేరకు వాలీ బాల్ కోర్టు కోసం 2 పో ల్స్,2 వాలీబాల్స్ ,1 నె ట్టు,10 వేల రూపాయలు విలువగల వాలీబాల్ సామాను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీ య వాలీబాల్ క్రీడా కారుడు కన్న రమేష్ గౌడ్, బీసీ సం క్షేమ సంఘం మండల అధ్యక్షులు అస రి రాజయ్య,బిసి నాయకులు పోచంపల్లి బక్క య్య,రమేష్,ప్రసాద్,మల్లేశం,కుమార్ స్వామి, బండారి మల్లయ్య తోపాటు క్రీడాకారులు పాల్గొ న్నారు.జిల్లా అధ్యక్షుడు తో పాటు జాతీయ వా లీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ గౌడ్, దాసరి రాజయ్యను ఘనంగా సన్మానించారు.

## అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ
### -క్రీసెంట్ కరస్పాండెంట్ సయ్యద్ నాసీర్
### -క్రీసెంట్ స్కూల్ లో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు




**సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ అని క్రీసెంట్ కరస్పాండెంట్ సయ్యద్ నాసీర్ స్ప ష్టం చేశారు.ఈ మేరకుపెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీ రాంపూర్ మండలం పెగడపల్లి,కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలోని క్రీ సెంట్ స్కూల్లో ముందస్తుగా రా ఖీ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరు పుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా కర స్పాండెంట్ సయ్యద్ నాసీర్ మాట్లాడుతూ వి ద్యార్థిని విద్యార్థులు ఒక్కొక్కరు రాఖీ కట్టుకుం టూ నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం కలిసి దేశాని రక్ష అనే నినాదంతో రాఖీ కట్టు కొ ని సం తోష పడ్డారని అన్నారు.అలాగే అన్నా చె ల్లెల అను బంధానికి ప్రతిరూపమైన రాఖీ వేడు కలునిర్వహించుకోవడంఆనందదాయకంగాఉం దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల క రస్పాండెంట్ సయ్యద్ నాసిర్,మమత,నిహారిక, అంజుమ్,చిత్ర తోపాటు ఉపాధ్యాయ బృందం వి ద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలపై మమకారం సొంత డబ్బులతో సహకారం
### -తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ చైర్మన్ మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్):**
పేదలపై మమకారం సొంత డబ్బులతో సహకా రం అందించి,ఆపద ఉన్న వారిని ఆదుకోవడ మే లక్ష్యమని తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ చై ర్మన్ తాళ్ల పల్లి మనోజ్ గౌడ్ తెలియజేశారు.ఈ మేరకు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రా మంలోని రైతులకు పొలాల కు పనిచేసే ఉపాధి కూలీలకు డబుల్ బ్యాటరీ పవర్ స్ప్రేయర్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు ఆర్థిక అభివృద్ధికి,ఉపాధికల్పన,విద్యా , వైద్య పరంగా,నిరుపేద పెళ్ళిలకు పెళ్లి కానుక లు ఇస్తూ ఎల్లప్పుడూ సుల్తానాబాద్ మండలం లో అందరికీ అందుబాటులో ఉంటాను అని తె లిపారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీలు,ఫౌం డేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల రుణమాఫీ మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
- సుల్తానాబాద్ లో రైతు సంబరాలలో భాగంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే
- 236 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ





**సుల్తానాబాద్, ఆగస్ట్ 17(నినాదం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 2 ల క్షల రుణ మాఫీ మాట ఇచ్చాంనిలబెట్టుకున్నాం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో2లక్షలరూపా యల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూసుల్తా నాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి వైశ్యభవన్ వరకు రైతులతో కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసిట్రాక్టర్ పై ర్యాలీనిర్వహించారు.అ నంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అ ధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని వరంగల్ డి క్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు.కృ తజ్ఞతగా సుల్తానాబాద్ కేంద్రంలో రైతులతో కలి సి ఘనంగా ర్యాలీ నిర్వహించామని అన్నారు. కొంతమంది రైతులకుసాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాక పోతే వాటిని కూడా తొందరలో నే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

**సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే...**
మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో సుల్తా నాబాద్ పట్టణం తో పాటు మండలంలోని వివి ధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు అనారోగ్య కారణంగా ఆసుపత్రుల్లో చికిత్స పొందగా వారి ఖర్చులకు నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖా స్తు చేసుకున్న 236 మంది లబ్ధిదారులకు 60 లక్షల రూపాయల విలువగల చెక్కులను కాంగ్రె స్ నాయకులతో కలిసిఎమ్మెల్యే విజయరమణా రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంపీడీవో దివ్యదర్శ నరావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రా జమల్లు,వైస్ చైర్ పర్స న్ బిరుదు సమత కృష్ణ, అంతటి అన్నయ్య గౌడ్,మినుపాల ప్రకాష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్,సాయిరీ మహేందర్,చిలుక సతీ ష్,వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు, దుగ్యాల సంతోష్ రావు,తొర్రీ కొండ ప్రభాకర్, కో ట శ్రీనివాస్తో పాటు మండలలనాయ కులు కాంగ్రెస్ శ్రేణు లు,మై నార్టీ నాయకులు రైతులు,సీఎం రిలీఫ్ ఫండ్ ల బ్ధిదారులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



**మంథని ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
మంథని మండలం కన్నాల పాఠశాల ను పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవీ ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం తల్లితండ్రులు తప్పకుండా సమావేశంలో పాల్గొని పిల్లల గురించి వివరాలు తెలుసుకొని చర్చించాలని అన్నారు.ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ తో పాటు సరైన ప్రణాళికతో చదవాలన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం మంచి ఉత్తర్ణత సాధించి జిల్లా కు మంచిపేరు తేవాలని సూచించారు.పరిశుభ్రత పాటించి మొక్కలు నాటి కాపాడాలన్నారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అని, ఆరోగ్య పరిరక్షణలో తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోషకులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు కాను గంటి శ్రీనివాస్, రాజు, రాధిక,సావిత్రి,శ్రీలత, సంపత్,మధు, రాధ,లతో పాటు ఏ ఏ పీసీ చైర్మన్ రమా పాల్గొన్నారు.

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
మంథని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడి యట్ ప్రథమ సంవత్స రం ఎంపీసీలో 18, బైపీసీలో 1 ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన గిరిజనులు, గిరిజనేతర విద్యార్థులు సైతం చేరవచ్చని తెలిపారు. ఆగస్టు 17 నుండి 19 వరకు న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలన్నారు.

## నగరాభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను 3 నెలల్లో పరిష్కరించాలి
- కార్పొరేషన్ రెవెన్యూ పెంచే దిశగా పక్కా కార్యాచరణ అమలు
- రామగుండం కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**గోదావరిఖని ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
రామగుండం నగర అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామగుండంలోని 14వ డివిజన్ లక్ష్మీపురంలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు వివరాలు మొబైల్ యాప్ లో నమోదు చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల వ్యవధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని, ముందుగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. రామగుండం లోని రమేష్ నగర్ లో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్ గురుకులాన్ని మరో భవనానికి షిఫ్ట్ చేయాలని, సమీపంలో మరో అద్దె భవనం చూడాలని అధికారులకు సూచించారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్పొరేషన్ తరపున సంపూర్ణ సహకారం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం రామగుండం పురపాలక భవనాన్ని సందర్శించిన కలెక్టర్ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నూతనంగా చేపట్టిన రోడ్ల , డ్రైయిన్ల నిర్మాణానికి సంబంధించి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆదాయం పెంచే విధంగా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని, ఆస్తి పన్ను బకాయిలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు.అంతకు ముందు అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామణ్, రెవెన్యూ ఇంచార్జి రాజలింగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### -వైద్యాధికారి డాక్టర్ అనుదీప్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్):**
సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వై ద్యాధికారి డాక్టర్ అనుదీప్ సూచించారు. సుల్తా నాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో వైద్య,ఆరో గ్యశాఖ ఆధ్వర్యంలో సీజన వ్యాధులు,వ్యక్తిగత పరిశు భ్రత గురించి విద్యార్థులకు అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరో గ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు పలుసూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాణిశ్రీ,డాక్టర్ కిరణ్,గర్రెపల్లి ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ప్రిన్సి పాల్ గిరిజ వైస్ ప్రిన్సిపాల్ పి హెచ్ ఎన్ సౌంద ర్య,ఎ ఎన్ మం జమునరాణి ,ఆశాలు,ఎల్లమ్మ, సృప్నఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల సాధనే లక్ష్యంగా పనిచేయాలి
### -పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెచ్.ఎంలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లిప్రతినిధి, ఆగస్టు17( నినాదం న్యూస్):**
విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై అంతర్గాం , పాలకుర్తి, రామగుండం మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో కలెక్టర్ శనివారం సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ఈఏడాది రూపొందించుకున్న లక్ష్యాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలు సాధించాలన్నారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ద వహించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్.ఎం లు వారంలో కనీసం మూడు పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల హెచ్.ఎం. లు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు



**ధర్మారం ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల చామనపల్లి తండా బి గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా చామనపల్లి గ్రామంలో 50 మందిని వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 24 మంది రక్తనాబణాలను సేకరించారు. అలాగే లంబడి తండా బి గ్రామంలో 64 మంది పరీక్షలు నిర్వహించి 12 మందికీ రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించామని అలాగే సీజనల్ వ్యాధుల దృష్ట్యా జక్కన్నపల్లిలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో మరియు ధర్మారం బీసీ హాస్టల్ లో అలాగే మేడారం బాలుర బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా అన్ని గదులలో దోమల మందును పైరిత్రం స్ప్రే చేశారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత తో పాటు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంపీ ఓ రమేష్ హెచ్ ఈ ఓ నరసింహారెడ్డి, డాక్టర్ గౌతమ్ కుమార్ డాక్టర్ జ్యోతి హెల్త్ అసిస్టెంట్ దామోదర్, లావణ్య ఏఎన్ఎం విజయ లలిత శ్రీలేఖ ఏఎన్ఎం జ్యోతి స్వరూప మల్లేశం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతిని వెలికితీస్తాం

- డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



**సిర్పూర్,ఆగస్టు17(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీస్తామని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వా హరీష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిని ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే డిసిసిబి సీఈవో తో మాట్లాడి అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు.అలాగే బ్యాంకులో గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద ఎత్తున జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తామని, కోఆపరేటివ్ రిజిస్ట్రార్ కు ఈ విషయం పై లేఖ రాస్తామని తెలిపారు. అలాగే రుణమాఫీ లబ్ధిదారులు , ఖాతాదారులు రోజుకు 100 మంది చొప్పున తమ ఆధార్ మరియు పట్టాదారు పాస్ పుస్తకాన్ని బ్యాంకు మేనేజర్ కు చూపించి రుణమాఫీ డబ్బులను , రుణమాఫీ జరిగిన ఖాతాలో నుంచి అదనపు పంట రుణం తీసుకోవచ్చని తెలియజేశారు.

**కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**
బెజ్జూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. మారుమూల మండలమైన బెజ్జూరు అభివృద్ధి కోసం అవసరమైన ప్రతిపాదనలన్నీ ప్రభుత్వానికి పంపించామని నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీ శంకర్, డిప్యూటి తహసీల్దార్ బీమ్లా నాయక్, మాజీ ఎంపిపిలు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, మాజీ వైస్ ఎంపిపి తాళ్ళ రామయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీవర్ధన్, తేలే బాపు, మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, దిగంబర్, గట్టు తిరుపతి గౌడ్, కుమ్మరి తిరుపతి, సామల తిరుపతి, వసీకాన్, పప్పుల మహేందర్, కొర్తే తిరుపతి, గూడ రాకేష్, సంతోష్, మెరుగు బాపు, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేసేదే చెప్తాం... చెప్పిందే చేస్తాం...

- తెలంగాణలో ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
- రైతన్నలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ,ఆగస్టు 17(నినాదం న్యూస్):** చేసేదే చెప్తాం చెప్పిందే చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర్య భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసి చూపించాం అని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం , పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కాశినాథం పంక్షన్ హాల్‌లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకి సంబంధించి2లక్షల రైతు రుణ మాఫీ పై రైతులకి సందేహాలను నివృత్తి చేయుటకు నిర్వహించిన సమావేశంలో శాసనసభ సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి,కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి పాల్గొన్నారు. ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే సంబంధిత ఏఈఓలను, మండల వ్యవసాయ అధికార్లను కలిసి మీ ఆధార్ కార్డు నెంబర్లు ఇచ్చి పరిశీలించుకోవాలని మంత్రి తెలిపారు. 2 లక్షల రుణం వరకు రైతుల పక్షాన ప్రభుత్వమే బ్యాంక్‌లకు కడుతుందని, 2లక్షలకి ఎక్కువ రుణం ఉంటే ఎక్కువ ఉన్నది రైతు కట్టిన వెంటనే ప్రభుత్వం 2 లక్షలు బ్యాంక్‌లో వేస్తుందని, రుణ మాఫీ కానీ వారు, రెండు లక్షల పైన ఉన్న వారు ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ని చూసుకొని అధికారులను కలవాలని మంత్రి తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం అని ఎ రైతు అధైర్య పడవద్దని మంత్రి తెలిపారు. కలెక్టర్ తేజస్ నందలాల్



పవర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడుతలలో ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే క్లస్టర్ లో ఏఈఓలు, మండలంలో ఏవో లు అందుబాటులో ఉంటారని వారికి లాగిన్ లు ఇవ్వటం జరిగిందని మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పితే సంబంధిత లోన్ వివరాలు తెలియపరుస్తారని అవసరం అయితే ప్రింట్ కూడా ఇస్తారని తెలిపారు. రుణ మాఫీ వ్యక్తుల వివరాలు తప్పుగా నమోదు అయి ఉంటే వారికి మాఫీ కాలేదని వాటిని సరిచేసుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు.కొంత మంది రైతుల వివరాలు నమోదు కాలేదని, ఆధార్ కార్డు నెంబర్లు తప్పు ఉన్న, ఆధార్ కార్డు లో పేరు అలాగే పాస్ బుక్ లో పేర్లు తప్పు ఉంటే వివరాలు సరిగ్గా జతపడలేదని చూపిస్తుందని అలాంటి వారు పేర్లు సరి చేసుకొని వ్యవసాయ అధికారులను కలిస్తే వారి లాగిన్ లో రుణ మాఫీ కి అప్లై చేయవచ్చు అని కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డు లేని వారు వ్యవసాయ అధికారులను కలిస్తే వారే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబానికి సంబందించిన ఆధార్ కార్డు నెంబర్లు తీసుకొని వారి లాగిన్ ద్వారా వారి లోన్ వివరాలను పరిశీలించి ఒక కుటుంబంగా పరిగణించి కుటుంబానికి 2 లక్షల వరకు రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేయటం జరుగుతుందని, తదుపరి రైతులు రుణమాఫీ కి సంబందించిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇస్తు రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఇంకా ఏమైనా రుణ మాఫీ కి సంబంధించి సందేహాలు ఉంటే జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తారని వారి చూచనలతో తదుపరి రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల వ్యవసాయ అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పనులను
# త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నినాదం న్యూస్ ):** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దశనాపూర్, జనకాపూర్ 3, 4 అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న నవీకరణ పనులను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో సరఫరా చేసిన సరుకులు, సామాగ్రిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్, పంచాయితీ రాజ్ డిఈ, ఎఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పండ్ల దుకాణంలోకి కారు..



**కాప్రా /జవహర్‌నగర్, ఆగస్టు 17 (నినాదం న్యూస్),** అతి వేగంగా దూసుకొచ్చిన కారు పండ్ల దుకాణంలోకి చొరబడింది. ఈసంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ సంతోష నగర్ నివాసముండేసురేష్ మద్యం మత్తులో శుక్రవారం రాత్రి అతని మిత్రుడుతో కలిసి దమ్మాయిగూడ వైపు వెళ్ళాడు.అతి వేగంగా, నిర్లక్షంగా కారు నడపడంతో రోడ్డు పక్కనే ఉన్న పండ్ల దుకాణాల వైపు కాపు దూసుకెళ్ళింది. పండ్లు రోడ్డు పాలయ్యాయి, ఇరువురికి గాయాలయ్యాయి. తమకు ఆస్థి నష్టం జరిగిందనిపండ్ల వ్యాపారులు జవహర్ నగర్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులు విధిగా...
# పాఠశాలకు హాజరవ్వాలి

- ప్రభుత్వ విద్యకు విద్యార్థుల్లో మనో వికాసం కల్పించాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా ఆగస్టు 17 : నినాదం న్యూస్):** కాప్రా ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టికను చూసి హాజరు కానీ ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, ఉపాధ్యాయులు విధిగా పాఠశాలకు హాజర అవ్వాలని, ప్రభుత్వ విద్యకు విద్యార్థుల్లో మనో వికాసం కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించరు,నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ,బాపు రాజ గోపాలం బాబీయా నాయక్ ,శ్రీనివాస్ చారి బి ఆర్ ఎస్, నాయకులు ఇంద్రయ్య , మైసయ్య , భాస్కర్ గౌడ్ ,మచ్చ శ్రీకాంత్ గౌడ్, కొప్పుల కుమార్, పిల్లి సాయి రాము, వడ్లకొండ కృష్ణ గౌడ్ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం






**మంచిర్యాల టౌన్ ఆగస్టు 17 (నినాదం న్యూస్ )** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అర్బన్ ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు పర్యవేక్షకులు జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో నమోదు చేసుకున్న ఆసుపత్రులు, ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్లు, మెటర్నరీ ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వాటిపైన కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్, డిఎంఅండ్‌హెచ్‌ఓ. డా.బి.హరీష్‌రాజ్‌తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని 25 ప్రభుత్వ వైద్య కేంద్రాల వైద్యులు 245 క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో నమోదు చేసుకున్న ఆసుపత్రుల వైద్యులు యాజమాన్యం పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులతో సీజనల్ జ్వరాలు వస్తునందున ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు కోఆర్డినేషన్ వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఉదయం 9 గంటల నుండి అందుబాటులో ఉండాలని ఆ ఆయా కేంద్రాలకు వచ్చే రోగులకు సేవలు అందించాలని ఉపకేంద్రాలు బస్తీ దవఖానాలు అంతట వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని రకాల మందులు నిల్వ చేసుకోవాలని ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ మున్సిపల్ పంచాయతీరాజ్ విద్యాశాఖ ఐసిడిఎస్ సమన్వయంతో పనిచేయాలని ఎక్కడైనా దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా, వ్యాధులు రికార్డు అయినచో వాటి వివరాలు ఆయా పంచాయతీ సెక్రటరీలకు మున్సిపల్ కమిషనర్లకు తెలిపి పిచికారిని చేయించాలి. అదేవిధంగా దోమలు పెరగకుండా చర్యలు చేపట్టాలి ప్రైవేటు వైద్యులు ఆసుపత్రులకు వచ్చే జ్వరపు రోగుల వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి తెలిపాలి.అదేవిధంగా నమోదయ్యే పాజిటివ్ కేసులను సీరం శాంపుల్ ద్వారా పరీక్ష చేసి డెంగ్యూగా నిర్ధారణ చేయాలి. క్లినికల్ ఎస్టాబ్లి ష్మెంట్ యాక్ట్‌లో భాగంగా అన్ని ఆసుపత్రులు రిజిస్టర్ చేసుకోవాలి. రిజిస్టర్ చేసుకున్న ఆసుప త్రులలో అన్ని చర్యలు చేపట్టాలి. రోగులకు వైద్యుల వివరాలను తీసుకొని ఫీజు వివరాలను డిస్ప్లే చేసి ఉంచాలి. ప్రతి ప్రైవేట్ ఆసు పత్రిలో రోగులకు సౌకర్యాలు కల్పించాలి. జిల్లాలో ప్రతి వైద్యుని వివరాలు ఆసుపత్రుల వివరాలు నమోదు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లాలో 32 స్కానింగ్ పిసిపి ఎన్‌డిటి ద్వారా నమోదు అయినది. అదేవిధంగా నమోదు అయిన స్కానింగ్ సెంటర్లలో యాక్ట్ ప్రకారంగా రికార్డులు మైంటైన్ చేయాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకొన బడును జిల్లాలో వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలలో వైద్య ఆరోగ్యశాఖ నమ్మకం కలగజే యాలి. డెంగ్యూ నోటిఫై డిసీస్ కావున డిక్లేర్ చేసేటప్పుడు అన్ని తెలుసుకున్న తర్వాతనే చేయాలి టీ హబ్లు డెంగ్యూ నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్షలు చేయబడును.సమీక్షలో జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక. ఎస్ అనిత డా. ప్రసాద్ డా.సుధాకర్ డా.హరిచంద్రరెడ్డి డా.కోటేశ్వరరావు, మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ డా. రమణ మంచిర్యాల జిల్లా డెంటల్ అసోసియే షన్ సభ్యులు డా. శ్రీనివాస్ డా.నిశాంత్ ఐఎంఏ సభ్యులు డా. మల్లేష్ డా. బాలాజీ బ్లడ్ బ్యాంక్ అధికారులు జిల్లాలోని ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ల యజమాన్యం వైద్యులు సూపర్వైజర్లు ఆర్‌వీఎస్‌కే సిబ్బంది బస్తీ దవఖాన సిబ్బంది పాల్గొన్నారు. బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741